జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 79 విశాఖపట్నం శుక్రవారం 04, డిసెంబర్ 2020 8 పేజీలు వెల : 5.00

## టీడీపీ ఎమ్మెల్యేపై సీఎం జగన్ ఆగ్రహం



అమరావతి (ప్రజాపాలన) : అసెంబ్లీ శీతాకాల సమావేశాలు నాలుగో రోజు సంక్షేమ బిల్లులపై చర్చ సందర్భంగా టీడీపీ సభ్యుడు నిమ్మల రామానాయుడు రాష్ట్రంలో పెన్షన్లపై అసత్యాలు ప్రస్తావించడంతో అధికార పక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చర్చలో జోక్యం చేసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. పెన్షన్ల పంపిణీపై టీడీపీ సభ్యులు చేసిన అసత్యాలను కొట్టిపారేశారు. ప్రతిపక్షం చేసిన ఆరోపణలపై చర్చను తాను సిద్ధమన్నారు. ఎన్నికలకు రెండు నెలల ముందు వరకు చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఎంత పెన్షన్ ఎంత అన్నది రాష్ట్రంలో ఎవ్వరిని అడిగినా చెబుతారని, ప్రతి ఒక్కరి నోటిలో నుంచి వచ్చేది రూ.1000 అని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రూ.2250 పెన్షన్ అందిస్తున్నామని సభలో స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు తన హయాంలో నాలుగు సంవత్సరాల 10 నెలల పాటు కేవలం రూ.1000 మాత్రమే పెన్షన్ ఇస్తూ, ఎన్నికలకు రెండు నెలల ముందు మాత్రం పెన్షన్ రూ.2 వేలు చేశారని విమర్శించారు. ఎన్నికలకు ఆరు నెలల ముందు వరకు, (అక్టోబరు 2018) వరకు రాష్ట్రంలో ఇచ్చిన పెన్షన్లు 44 లక్షలు మాత్రమేననీ, తమ ప్రభుత్వంలో 61.94 లక్షల పెన్షన్లు ఇస్తున్నామని వెల్లడించారు. చంద్రబాబు హయాంలో పెన్షన్ బిల్లు రూ.500 కోట్లు కూడా లేదని, ప్రస్తుతం తమ ప్రభుత్వంలో నెలకు 1500 కోట్ల రూపాయలు పెన్షన్ల రూపంలో ఇస్తున్నామన్నారు. టీడీపీ నేతలు ఓ పద్ధతి ప్రకారం అబద్ధాలు చెబుతూ.. మోసాలు చేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఎన్నికలకు ముందు ఏం చెప్పామన్నది మేనిఫెస్టోలో రాశామని, ఆ మేనిఫెస్టోను బైబిల్, ఖురాన్, భగవద్గీతగా భావిస్తాం అని కూడా చెప్పామన్నారు.

### సభాహక్కుల ఉల్లంఘన తీర్మానం

సభలో చర్చ సందర్భంగా అసత్యాలు ప్రచారం చేస్తున్న టీడీపీ సభ్యుడు రామానాయుడుపై సీఎం జగన్ మండిపడ్డారు. ఆయన రామానాయుడు కాదు. డ్రామానాయుడని ఎద్దేవా చేశారు. అన్నీ అబద్ధాలు చెబుతూ.. ఉద్దేశపూర్వకంగా సభను తప్పు దోవ పట్టిస్తున్నారని అన్నారు. ఆయనపై సభాహక్కుల ఉల్లంఘన తీర్మానం కోరుతున్నామన్నారు. ఆ తర్వాత సభా నాయకుడి సూచన మేరకు టీడీపీ సభ్యుడు రామానాయుడిపై సభా హక్కుల ఉల్లంఘనకు సంబంధించి చర్యలు కొనసాగుతాయని స్పీకర్ తెలిపారు.

## రైతు సమస్యల పరిష్కారానికి కృషి

### రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు అంబటి కృష్ణారెడ్డి



సచివాలయం, డిసెంబర్ 3 (ప్రజాపాలన) : రాష్ట్ర రైతాంగం సంక్షేమమే ధ్యేయంగా, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు అంబటి కృష్ణారెడ్డి తెలిపారు. సచివాలయంలోని నాలుగో బ్లాక్ లో గురువారం కార్యాలయ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ముందుగా వేద పండితుల మంత్రోచ్ఛారణాల నడుమ కార్యాలయ ప్రవేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి....తనపై నమ్మకం ఉంచి కీలకమైన బాధ్యతలు అప్పగించినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. నూటికి నూరు శాతం సీఎం నమ్మకాన్ని నిలబెట్టేలా రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వ్యవసాయ శాఖ సలహాదారుగా తాను సెప్టెంబర్ 21న బాధ్యతలు చేపట్టానన్నారు. రైతు అవసరాలను, ఇబ్బందులను ఎప్పటికప్పుడు సీఎం దృషికి తీసుకెళతానన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతు పక్షపాతి అని, అన్నదాతల సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరిస్తారన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనేది ఆయన ఉద్దేశమన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, నివర్ తుఫాన్ కారణంగా పంటలన్నీ నీటమునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇప్పటికే 4 జిల్లాల్లో స్వయంగా పరిశీలించి, పంట నష్టాలను నమోదు చేశామన్నారు. త్వరలో మిగిలిన జిల్లాల్లోనూ పర్యటించి, పంట నష్టాలను నమోదు చేసి, సీఎం దృష్టికి తీసుకెళతానన్నారు. తానూ వ్యవసాయం చేశానని, రైతుల ఇబ్బందులు, కష్టాలు తెలుసని అన్నారు. రాష్ట్రంలో మరింతగా వ్యవసాయాభివృద్ధి కోసం ప్రభుత్వానికి విలువైన, సలహాలు సూచనలు అందజేస్తానన్నారు. కార్యాలయ ప్రవేశ సందర్భంగా వ్యవసాయ శాఖ సలహాదారు అంబటి కృష్ణారెడ్డిని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథ రాజు, ఎమ్మెల్యేలు రఘురామరెడ్డి, సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీలు గోవింద రెడ్డి, శివనాథ్ రెడ్డి తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అనుచరులు పాల్గొని... వ్యవసాయ శాఖ సలహాదారు అంబటి కృష్ణారెడ్డికి అభినందనలు తెలిపారు.

## ప్రధాని మోదీకి ఎంపీ సురేష్ ప్రభు లేఖ



న్యూఢిల్లీ : ప్రధాని మోదీకి ఎంపీ సురేష్ ప్రభు లేఖ రాశారు. జీడీపీ పుంజుకోవడంపై ప్రధాని మోదీకి సురేష్ ప్రభు అభినందనలు తెలిపారు. ఏపీలో కార్పొరేషన్లకు చెందిన నిధులను సంక్షేమ పథకాలకు మళ్లించడంపై అభ్యంతరం సురేష్ ప్రభు వ్యక్తం చేశారు. దీని వల్ల ఆర్థిక పురోగతి కుంటుపడటమే కాకుండా..అభివృద్ధి క్షీణిస్తుందని లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా మారిందన్నారు. ఏపీ ఆర్థిక పరిస్థితి చేయిదాటక ముందే సరైన చర్యలు తీసుకోవాలని.. ఇప్పటికే నిర్మలా సీతారామన్‌ను సురేష్ ప్రభు కోరారు.

## ఆధునిక కవి తత్త్వవేత్త కనకదాసు సేవలు అందరికీ ఆదర్శం

### మంత్రి వేణుగోపాల కృష్ణ



అమరావతి,3 డిశంబరు (ప్రజాపాలన) : ఆధునిక కవి,తత్త్వవేత్త సంగీతకారుడు,స్వరకర్త కనకదాసు సమాజానికి అందించిన సేవలు ఎనలేనివని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖా మాత్యులు సి హెచ్.శ్రీనివాస వేణుగోపాల కృష్ణ కొనియాడారు.కనకదాసు జయంతిని పురస్కరించుకుని గురువారం అమరావతి సచివాలయంలో రెండవ బ్లాకులో మంత్రివర్యుల చాంబరులో కనకదాసు చిత్రపటానికి సహచర మంత్రులు బాలినేని శ్రీనివాస్,శంకర నారాయణ లతో కలిసి మంత్రి వేణు గోపాలకృష్ణ పూలమాల వేసి ఘణంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా మంత్రి వేణు గోపాలకృష్ణ మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు చెందిన కురుబ/కురుమ కులంలో 1509-1609 కాలంలో జీవించిన గొప్ప భక్తుడు ఆధునిక కవి,తత్త్వవేత్త,సంగీతకారుడు స్వరకర్త కనకదాసు ఆనాడు సమాజానికి అందించి సేవలు ఎనలేనివని పేర్కొన్నారు.ఆయన కర్ణాటక సంగీతం కోసం కన్నడ భాషలో రచించిన కీర్తనలు,ఉప భోగాల వల్ల బాగా ప్రాచుర్యం పొందారన్నారు.1509లో కర్నాటకలోని బాద గ్రామంలో జన్మించిన కనకదాసు అసలు పేరు తిమ్మప్ప నాయకుడని చెప్పారు.ఆయన బాగా చదువుకుని సమాజాన్ని అన్ని కోణాల్లో సూక్ష్మ పరిశీలన చేశాడని చిన్న వయస్సులోనే నరసింహ స్తోత్రం,రామధ్యాయ మంత్రం,మోహన తరంగిణి అనే కవిత్వాలను రచించాడన్నారు. అంతేగాక కనకదాసు సామాన్యులకు అర్థమయ్యే విధంగా కన్నడ భాషలో రచనలు చేస్తూ కీర్తనలు రాస్తూ వేదాంతాన్ని అభ్యసించి గొప్ప కృష్ణ భక్తుడయ్యాడని మంత్రి వేణు గోపాలకృష్ణ పేర్కొన్నారు. నేడు కులాల మధ్య అంతరాలను తగ్గించి అన్ని కులాలను సమాన స్థాయిలో అభవృద్ధి లోకి తేవడం ద్వారా సమసమాజ స్థాపనే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని మంత్రి వేణు గోపాలకృష్ణ పేర్కొన్నారు.అందుకే వెనుకబడిన కులాల వారికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి వారిని ఆర్థికంగా సమాజికంగా అభవృద్ధి బాటలో నడిపేందుకు అనేక అవకాశాలను కల్పిస్తున్నారని చెప్పారు.అందరికీ విద్యను అందించి వారిని సమాజంలో అన్ని రంగాల్లో ముందుకు తీసుకవెళ్లేందుకు ఒక సామాజిక బాధ్యతగా కృషి చేస్తున్నారని తెలిపారు.దేశంలోని కురుబ జనాభాలో రెండిట మూడు వంతులు ఒక్క కర్నాటక రాష్ట్రంలోనే నివశిస్తుండగా మన రాష్ట్రంలో అనంతపురం, కర్నూలు, చిత్తూరు కడప జిల్లాల్లో నివశిస్తున్నట్టు చెప్పారు.కురుమ కులస్థులు కూడా మిగతా వెనుకబడిన కులాల వలె కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు.స్వాతంత్ర్యం రాకముందు ఈ కురుమ వర్గం వారు అర్థ సంచార జాతుల్లో ఉండేవారని స్వాతంత్ర్యానంతరం వీరిని వెనుకబడిన వర్గాల్లో చేర్చి 1974లో బిసి-బి జాబితాలో చేర్చారని మంత్రి గుర్తు చేశారు.వీరి ప్రధాన జీవనోపాధి గొర్రెలు,మేకల పెంపకం మరియు వ్యవసాయమని తెలిపారు.అంతేగాక మాంసం,తోళ్ల ఉత్పత్తి,పాల వ్యాపారం, ఉన్ని ఉత్పత్తి,ఉన్ని వస్తువుల తయారీ(కంబళ్ళ తయారీ)పై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి శంకర నారాయణ మాట్లాడుతూ కనకదాసు జయంతి వేడుకలను నిర్వహించాలని గత ప్రభుత్వాలకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోలేదని కాని ఈప్రభుత్వం ఈవేడుకలను నిర్వహించేందుకు అవకాశం కల్పించడం ఆనందదాయకని పేర్కొన్నారు.కనకదాసుకు ఉడిపితో ఒక ప్రత్యేక అనుబంధం ఉందని శ్రీకృష్ణుని ప్రసిద్ధ భక్తుడైన కనకదాసును తలచకుండా ఉడిపి కృష్ణుని గురించి ఎవరూ ఆలోచించలేరని అన్నారు.ఉడిపి లో ప్రవేశించినపుడు గంభీరమైన కనక గోపురం ప్రతివారిని ఆకర్షిస్తుందని ఆగోపురం కింద కనకన కిండి లేదా కనకన కిటికీ ఉంటుందని చెప్పారు.శ్రీకృష్ణ దేవరాయల గురువైన వ్యాస రాయలకు కనకదాసు అనుచరుడని వ్యాసరాయ స్వామీజీ అభ్యర్ధనపై కనకదాసు ఉడిపికి వచ్చాడని అయితే బ్రాహ్మణ పూజారులు కనకదాసును తక్కువ కులం వాడని ఆలయంలోకి ప్రవేశించనివ్వలేదని పేర్కొన్నారు.కనకదాసు గుడిబయటే కూర్చుని భక్తి పారవశ్యంతో శ్రీకృష్ణ కీర్తనలు గానం చేశాడని కొంతాకాలానికి గుడి గోడ పడిపోయి స్వామి విగ్రహం కనకదాసు ఉన్న వైపునకు తిరిగిందని గుర్తు చేశారు.గుడి ఆవరణ చుట్టూ ఉన్న ప్రహారికీ పగులు ఏర్పడగా ఆ పగులు గుండా కనకదాసు స్వామిని దర్శించుకునేవాడని ఈకారణంగానే ఉడిపి దేవాలయం తూర్పు ముఖంగా ఉన్నప్పటికీ శ్రీకృష్ణ విగ్రహం పడమర ముఖంగా ఉంటుందని మంత్రి శంకర నారాయణ చెప్పారు.కనకదాసు నలచరిత్ర,హరిభక్త సార, నృసింహస్తవ,రామధ్యాన చరిత్ర,మోహన తరంగిణి వంటి రచనలు చేశారని మంత్రి శంకర నారాయణ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మంత్రి బాలినేని శ్రీనివాసరావు,వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్,బిసి సంక్షేమశాఖ సంచాలకులు బి.రామారావు పాల్గొని కనకదాసు చిత్రపటానికి పష్పాంజలు అర్పించి ఘణంగా నివాళులర్పించారు.





## చెత్తపై అవగాహన తప్పనిసరి:కమిషనర్




పొన్నూరు ప్రజాపాలన : వ్యర్థ పదార్థాలుగా మిగిలిన చెత్త చెదారం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక భావనగర్ కాలనీ 1వ వార్డులో జరిగిన సదస్సులో మహిళలకు పొడిచెత్త తడి చెత్త వేరు చేసే పద్ధతులను వివరించారు. చెత్త ద్వారా ఇంటివద్దనే సేంద్రీయ ఎరువులు తయారు చేసుకునే పద్ధతులను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మీపతి, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

## వాహన మిత్ర కు 100 దరఖాస్తులు



పొన్నూరు ప్రజాపాలన : వాహన మిత్ర కింద గురువారం పొన్నూరు మున్సిపాలిటీ లో జరిగిన ఇంటర్వ్యూ లకు 100 దరఖాస్తులు అందాయని మున్సిపల్ కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు విలేఖరుల కు తెలిపారు. వాహన మిత్ర కింద పొన్నూరులో 11మంది లబ్దిదారులకు మాత్రమే అవకాశం ఉందని వీరిలో బీసీలు 3,ఇ బీసీలు 3,ఎస్సీ 3,ఎస్టీ 1,ముస్లిం మైనారిటీ 1మాత్రమే అవకాశం ఉందన్నారు. నాలుగు చక్రాలు వాహనాలు ప్రభుత్వం 50శాతం సబ్సిడీపై అందిస్తుందన్నారు. ఈ ఇంటర్వ్యూలలో కమిషనర్‌తో పాటు బాపట్ల వెహికిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ప్రసాద్, వివిధ బ్యాంకు ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలని ధర్నా



చీరాల ప్రజాపాలన : కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారిన తెచ్చిన వ్యవసాయ బిల్లు, విద్యుత్ బిల్లులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ దేశ రాజధాని ఢిల్లీలో నిరసన ప్రదర్శన చేస్తున్న రైతులకు మద్దత్తుగా చీరాలలో బుధవారం ర్యాలీ నిర్వహించారు.

రైతులపై దమనకాండకు దిగిన మోదీ వైఖరిని గర్హిస్తూ వ్యవసాయ బిల్లు వల్ల కార్పొరేట్లు పంపిణీ చేసే విత్తనాలు,పంటలు మాత్రవే పండిచాలనే మోడీ ఆలోచన మంచిదికాదని ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. ఈ ర్యాలీలో సిపిఐ, సిపిఎం, సమాజ్ వాదీ పార్టీ వివిధ ప్రజాసంఘాల నాయకులు గడియారస్థంభం కూడలి నుండి పట్టణంలో ర్యాలీ నిర్వహించి తాశిల్దార్‌కి వినతిపత్రాన్ని సమర్పించారు.

## 12న జాతీయ లోక్ అదాలత్ జడ్జి శ్రీదేవి

ప్రజాపాలన పొన్నూరు : స్థానిక కోర్టు ఆవరణలో ఈ నెల 12వ తేదీన మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరుగుతుందని పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సి విల్ జడ్జి చైర్మన్ మండల న్యాయ సేవాధికార కమిటీ డి.శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. కక్షిదారులు హాజరు లేకుండా వాట్సాప్, జి మెయిల్, తదితర సౌకర్యాలు ద్వారా పిటిషన్లను స్వీకరించి పరిష్కారానికి ఇది వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. కక్షిదారులు తమ పిటిషన్లను 9985283571,9948478350 సెల్ నెంబర్లు ద్వారా వాట్సాప్ చేయాలని సూచించారు. సివిల్, క్రిమినల్, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్, ముందస్తు రాజీ లాంటి ఎలాంటి రాజీపడదగిన కేసులనైనా ఈ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు




వేటపాలెం, (ప్రజాపాలన) : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని భవిత సెంటర్ నందు అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ ఏకాంబరేశ్వరరావు పాల్గొని విభిన్న ప్రతిభావంతులు తమ తమ ప్రతిభ ద్వారా సమాజంలో మంచి గుర్తింపు పొందాలన్నారు. హెలెన్ కెల్లర్ వంటి వారిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఎవరికీ తీసిపోని విధంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమాన్ని కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ రామిరెడ్డి, ధనలక్ష్మి, ఫిజియోథెరపిస్ట్ చైతన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

## అర్హులైన వికలాంగులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి




ప్రజాపాలన పొన్నూరు : పొన్నూరు నియోజకవర్గంలో అర్హులైన దివ్యాంగులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ పొన్నూరు నియోజకవర్గ వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సంఘం అధ్యక్షుడు మురుగుల సాంబశివరావు అధ్యక్షత వహించారు. దివ్యాంగులు ప్రతి ఒక్కరికి ప్రత్యేక రేషన్ కార్డు మంజూరు చేయాలని, ప్రభుత్వం కల్పించిన నివేసనా స్థలాలలో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కు మద్దతుగా పాల్గొన్న ఏఐటియుసి పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు మాట్లాడుతూ దశాబ్దాలుగా దివ్యాంగులు కోర్కెలు అపరిష్కృతంగానే ఉన్నాయన్నారు. వారికి ప్రత్యేకంగా ఇండ్ల స్థలాలు కేటాయించడంతో పాటు ప్రభుత్వ నిబంధనల మేరకు వారికి చెందాల్సిన సకల సౌకర్యాలు అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వివిధ డిమాండ్లు తోకూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ ఓంకార్ కు అందజేశారు. అంతకుముందు సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పేదలకు ఉచితంగా అల్పాహారం పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి కె.ప్రసన్నకుమార్, షేక్ బాజీ,పండ్ల వర్తక సంఘం నాయకులు కిషోర్, సుభాని, ఇమామ్, గెరా రామారావు, తాడికొండ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవటంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలం:ధూళిపాళ్ళ







ప్రజాపాలన పొన్నూరు : పంట నష్టపోయిన రైతులను ఆదుకోవటంలో పాలక, అధికార యంత్రాంగాల వైఖరి పూర్తిగా విఫలమైన రీతిలో ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పొన్నూరులోని నిడుబ్రోలు జడవల్లి, వడ్డిముక్కల ప్రాంతాల్లోని తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను సందర్శించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ నేటివరకు ఏ గ్రామాన్ని సందర్శించిన పంట నష్ట పరిహార నమోదు చేయలేదని రైతులు వాపోతున్నారని అన్నారు. స్వయంగా క్షేత్రస్థాయి అధికారులచే నమోదు ప్రక్రియ విధి విధానాలపై స్పష్టత లేదు. క్షేత్రస్థాయి సిబ్బంది భూ యజమానులకు మాత్రమే పరిహార నమోదు చేయమని పంట నమోదు యాప్ లో ఉన్నట్లు చెబుతున్నారు మరి కౌలు రైతుల పరిస్థితి ఏమిటి. పంట నష్టపోయిన ప్రతి రైతు వివరాలను ఈ క్రాప్ యాప్ నమోదుతో సంబంధంలేకుండా నష్ట పరిహార జాబితాలో నమోదు చేసి పరిహారం అందచేయాలని నరేంద్రకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవదాయ భూములను సాగు చేస్తున్న రైతులకు కౌలు మినహాయింపు ఇచ్చి ప్రతి రైతుకు నష్ట పరిహారం అందించే విధముగా క్షేత్రస్థాయి సిబ్బంది పంట నష్ట నమోదు జాబితాలను రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని నరేంద్రకుమార్ అన్నారు. ప్రభుత్వం చర్యలు ప్రకటనల రూపంలో ఘనంగా ఉన్నప్పటికి ఆచరణలో శూన్యంగా ఉన్నాయని అన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యంగుల దినోత్సవం




దాచేపల్లి ప్రజాపాలన : దాచేపల్లి స్త్రీ శక్తి భవనంలో చిలుముల్ల దుర్గారావు మరియు నాగులమీరా ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఏ కార్యక్రమానికి ముఖ్య అదితిగా ఫర్ ది పూర్ పీపుల్ డెవలప్మెంట్ ఫౌండేషన్ అధ్యక్షురాలు గడ్డం ప్రసన్న లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్వము మీ ముందు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అన్ని సక్రమంగా ఉన్నవారికంటే దివ్యంగులకే విసక్షణ జ్ఞానం ఎక్కువగా ఉంటుందన్నారు. గురజాల నియోజక వర్గ మ్మెల్యే మహేష్ రెడ్డి గురించి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని అన్నారు. దివ్యాంగులకు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలపలన్నారు. అదేవిదంగా ఇళ్ల స్థలాలు రాకపోతే దాతల సహకారంతో రెండు ఎకరాలు స్థలం కొని స్థలాలు ఇప్పించే మార్గం చేదాం అన్నారు. దివ్యంగులకు చీరలు, దుప్పట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సెక్రెటరీ జానపాల్. శ్రీనివారావు తదితరులు పాల్గొన్నారు.

## పసుపు చైతన్యం కార్యక్రమములో మాజీఎమ్మెల్యే సౌమ్య



నందిగామ డిసెంబర్ 3 ప్రజాపాలన : కంచెల గ్రామము పసుపు చైతన్యం కార్యక్రమములో భాగంగా రైతులు, దేశం నాయకులు మరియు మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య నివర్ తుఫాన్ వలన దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు పరిస్థితి చాలా దయనీయంగా ఉందన్నారు. పంటలకు ఇన్సూరెన్స్ కట్టమంటే కోపం, రైతుల శ్రేయస్సు ను దృష్టిలో పెట్టు కొని ప్రతిపక్ష నాయకులు ఏమి చెప్పిన అధికార పార్టీ నాయకులకు పట్టదా?ఇవాళ వరి కోత కు మిషన్ 10 వేలు లేకుండా చేలోకి వచ్చే పరిస్థితి లేదన్నారురైతు భరోసా కేంద్రాలకు వెళ్లమంటున్నారు, మీరు ఇచ్చిన విత్తనాలు నాసిరకం విత్తనాలు అవ్వటం వల్ల పంటలు అన్ని తాలుకాయలు వచ్చాయన్నారు. గ్రామాల్లో పంటలు పరిస్థితి చూస్తుంటే ఏ పంట కూడా చేతికి రాని దుస్థితి కనబడుతుంది. ఈ విధంగా రైతులు 20నుంచి 30వేలు దాకా పెట్టుబడి పెట్టి పంట నష్టం వాటిల్లి ఇన్ని బాధలు పడుతుంటే గ్రామంలో ఉన్న అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేసేసారు. గతంలో సంబంధిత అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఎక్స్టెన్షన్‌లో భాగంగా చ దువుకున్న పిల్లలను పెట్టి గ్రామాల్లోకి వెళ్లి రైతుల బా ధలను వాళ్ల సమస్యలను తెలుసుకొని సంబంధిత ఏవోకి చెప్పి పరిష్కరించే వాళ్లుఇవాళ గ్రామాల్లో వాలంటీర్ దగ్గరకు వెళ్లమంటున్నారు. సచివాలయ దగ్గర కు వెళ్లమంటున్నారని ఎద్దేవ చేసారు.

## మునిసిపల్ కార్మికుల కు బకాయలు వెంటనే విడుదల చేయాలి



నరసరావుపేట ప్రజాపాలన : మున్సిపల్ కార్మికులకు 6 నెలలుగా బకాయి ఉన్న హెల్త్ అలవెన్స్ లను ఇంజనీరింగ్ విభాగం కార్మికులకు స్కిల్, సెమీ స్కిల్డ్ వేతనాలను అమలు చేయాలని పశ్చిమ గుంటూరు జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సాల్మన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర జాయింట్ ఆక్షన్ కమిటీ పిలుపు లో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని ఇంజనీరింగ్ కార్మికులందరికీ ఈ ఎస్ ఐ కల్పించాలని, మున్సిపల్ కార్మికులను సచివాలయ బదిలీ చేసే నిర్ణయాలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం మున్సిపల్ కార్మిక కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిలార్ మసూద్, పి రాజు, యోహాన్, మల్లయ్య, పిట్ట ఏసు ఏఐటీయూసీ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, డేవిడ్, దీనమ్మ నాయకత్వం వహించారు.



## నరసరావుపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన




నరసరావుపేట ప్రజాపాలన : నరసరావు పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, పిసీసీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్ ఆదేశాల మేరకు, గురువారం పార్టీ కార్యాలయానికి దగ్గరలో డీసిసి అధ్యక్షుడు అలెగ్జాండర సుధాకర్ ఆధ్వర్యంలో రైతుల పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి పై నిరసనగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లో ఆలెగ్జాండర సుధాకర్ మాట్లాడుతూ రైతులకు నష్టం వాటిల్లే రీతిలో పార్లమెంటులో ఆమోదించిన 3 వ్యవసాయ బిల్లులను రద్దు పరచుకోవాలని డిమాండ్ చేస్తూ పార్లమెంటు ముట్టడికి భారత దేశ వ్యాప్తంగా రైతులు ఢిల్లిని చుట్టుముట్టగా వారిని ఢిల్లీలోకి రాకుండా పోలీస్ వారు బలప్రయెగాన్ని ప్రదర్శించారు. వారి బల ప్రయోగాన్ని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాన్ని కాంగ్రెస్ పార్టీ నిరశిస్తుందని అన్నారు.రైతుల ప్రయోజనాల ను అడ్డుకున్న ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాగించలేదని, 3వ్యవసాయ బిల్లులను పార్లమెంటులో మొదటిసారిగా అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీ అని, అలాగే ఢిల్లీలో కోటి 20 లక్షల మంది రైతులు పోరాడుతున్నరని ర్యెతులు,కౌలురైతులు చాలా నష్టపోయారని వారికి వెంటనే నష్ట పరిహారం ఇవ్వాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలు పట్టించుకోకుండ రాజకీయాలు చేయడం తగదని దేశానికే వెన్నెముక రైతు, అలాంటి రైతుల నడ్డి విరగొట్టారని రైతుల మరణానికి కారణమైన ఈ ప్రభుత్వం ప్రజలకు సరైన పాలన ఇవ్వలేదని అన్నారు. దేశం అన్ని విధాలా నష్టపోతుందని పత్రికా ముఖంగా తెలియ పరిచారు. ఇంకా ఈ కార్యక్రమములో జిల్లా నాయకులు నిమ్మకాయల బాజీ,సీదా కృష్ణా రావు, మాబు జాను,మాజీ కౌన్సిలర్ ఆర్. శ్రీనివాసరావు యూత్ నాయకులు రహిమనూ, నాగేంద్ర,బాషా పీర్,బీసీ నాయకులు సవాని కాశీ,కొండలు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల దినోత్సవం సందర్భంగా రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్‌లో వికలాంగులకు బోజనాలను పంపిణీ





నరసరావుపేట ప్రజాపాలన : ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ ఆశ్రమంలో వృద్ధులకు వికలాంగులకు భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అప్పారావు భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వికలాంగుల రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి కృష్ణమూర్తి పాల్గొని మాట్లాడుతూ మనిషిలోని ధైర్యం అతని విజయానికి అవిటితనం అడ్డు రాకూడదని అన్నారు. ప్రతి వికలాంగులు ధైర్యంగా ఉండు తన జీవితాన్ని విజయ వంతంగా చేసుకోవాలని వికలాంగులకు తెలిపారు. అనంతరం వికలాంగులకు వృద్ధులకు భోజన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రస్తుత చైర్మన్ శ్రీ కృష్ణ కుమారి ,బి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులకు నిత్య అవసర సరుకులు పంపిణీ



నరసరావుపేట ప్రజాపాలన : శ్రీవాగ్దేవి స్మార్త పురోహిత సంఘం ఆధ్వర్యంలో ప్రతినెల నిత్యావసర సరుకుల పంపిణీలో భాగంగా ఈ నెల కూడా 12 మంది పేద బ్రాహ్మణులకు నిత్యం సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పాతూరు లోని శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంలో నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్‌విఎన్ పుల్లారావు, డాక్టర్ రొంపిచర్ల ఆంజనేయులు, దుర్గ బాబు పాల్గొని వారి చేతుల మీదగా పేద బ్రాహ్మణులకు నిత్య సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వాగ్దేవి స్మార్త పురోహిత సంఘం అధ్యక్షులు రంగావఝ్యుల సుబ్రహ్మణ్యశాస్త్రి మాట్లాడుతూ పేద బ్రాహ్మణులకు ఎలాంటి ఆపద ఉన్నా సంఘం తరఫున ఆదుకోవటంలో వాగ్దేవి స్మార్త పురోహిత సంఘం ముందు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాగే శివ కృష్ణ శర్మ. కేత ముక్కల చంద్రశేఖర శర్మ. చైతన్య శర్మ. కే సత్యనారాయణ. దత్తాత్రేయ శర్మ లక్ష్మణ్ శర్మ చైతన్య శర్మ. ఫణి శర్మ. మల్లవరపు వాసు శర్మ. వేణు శర్మ రాంబాబు శర్మ తదితర సభ్యులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ ఆఫీస్ ముందు సిపిఎం పార్టీ ధర్నా





నందిగామ డిసెంబర్3 ప్రజాపాలన : మున్సిపాలిటీ ఆ ఫీస్ ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నం దిగామ కార్యదర్శి కే గోపాల్ మాట్లాడుతూ పట్టణాల్లో ఆస్తి పన్ను క్యాపిటల్ విలువ ఆధారంగా నిర్ణయించే విధంగా చేపడుతున్న చట్ట సవరణలను ఉపసం హ రించుకోవాలని. సిపిఎం పార్టీ డిమాండ్ చేసిందిఇప్ప టివరకు పట్టణాల్లో అద్దె ఇల్లు ఆధారంగా ఆస్తిపన్ను నిర్వహిస్తున్నారు. ఇప్పుడు ఆ పద్ధతి మార్చి ఆస్తి యొక్క క్యాపిటల్ విలువ రిజిస్టర్ ఆఫీస్ స్టాంప్ డ్యూ టీ కోసం నిర్ణయించిన విలువ లో శాతంగా ఆస్తిపన్ను నిర్వహించే విధంగా మున్సిపల్ చట్టాలు మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం 23 తేదీన ఆర్డించి 16 2020 ను జా రీ చేసింది ఆస్తి యొక్క క్యాపిటల్ విలువలు నివాస గృహాలకు 0.1 శాతం నుండి జీరో పాయింట్ ఫైవ్ శా తానికి నివాస్ ఇతర గ్రహాలకు 0.7% నుండి 2.0 శా తంగా ఇటలీలో నివాస గృహాలకు ఆస్తి పన్ను నిర్ణ యించారు. దీనివల్ల ఆస్తిపన్ను విపరీతంగా పెరిగిపో తాయి. ఇప్పటికీ 10 రెట్లు పెరుగుతుంది. ఇది గృహ యజమానులకు భరించలేని భారంగా మారుతుంది. దీనికి అదనంగా చెత్త తరలింపు కొరకు ఏజెంట్ చా ర్జీల పేరుతో పూర్తి చార్జీలు వసూలు చేయాలని. కూ డా చట్టాల్లో పెట్టారు. నీటి చార్జీలు డ్రైనేజి ఛార్జీల పెం పుదల కూడా జీవోలు విడుదల చేశారు. ఇవి కూడా విపరీతమైన భారాలు ప్రజలపై మోపుతున్నారు. ఈ చట్ట సవరణ చేసిన చట్టాలను ఉపసంహరించుకో వా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సయ్యద్ కాసిం వేల్పుల,ఏసోబు, జి గోపీనాయక్, కమిటీ సభ్యులు బత్తుల వెం కటేశ్వర్లు,షేక్ జాన్ వలి, షేక్ జానీ,ఉపుతోళ్ల స్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ వికలాంగుల దినోత్సవం



చేబ్రోలు ప్రజా పాలన : మండల కేంద్రమైన చేబ్రోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి %వీూణూ. ్రా%. సుధారాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికలాంగులు తమ అంగవైకల్యం ని చూసి బాధపడకుండా ఆత్మవిశ్వాసంతో ఉండాలని, ప్రతి ఒక్క వికలాంగుడు మంచి పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని, వికలాంగులు అందరూ ఒకరికొకరు సహాయం సహకారాలు చేసుకోవాలని, వికలాంగుల పట్ల సమాజం కూడా ప్రేమ, అభిమానం, మానవత్వం చూపించాలని, వారు కూడా మనలాంటి మనుషులే అని, ఆమె అన్నారు వికలాంగుల కొరకు ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెడుతుందని ప్రతి ఒక్క పథకాన్ని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని, తమ సహకారం వికలాంగులకు ఎప్పుడూ ఉంటుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమానికి మండలంలోని వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుంటూరు నుంచి మాచర్ల వెళ్లే ఆర్టీసీ బస్సు



రాజుపాలెం ప్రజా పాలన : రోజు ఉదయం గుంటూరు జిల్లా రాజుపాలెం మండలం అను పాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన యువకుడు అనుపాలెం గ్రామానికి చెందిన వీర్ల భాను సాయి (18)బైకుపై సత్తెనపల్లి వెళుతుండగా గుంటూరు నుంచి మహబూబ్నగర్ వెళ్తున్న మహబూబ్ నగర్ ఆర్టిసి బస్సు ఢీకొనడంతో భాను సాయి అక్కడికక్కడే మృతి చెందినట్లు పిడుగురాళ్ళ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ %జూ జ%ఆంజనేయులు తెలిపారు. విషయం తెలుసుకున్న రాజుపాలెం స్టేషన్ ఏఎస్ఐ కిరణ్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతుడు బాను సాయిని సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రంగు మారిన ధాన్యాన్ని, అలాగే మొలకెత్తిన గింజల్ని ప్రభుత్వమే కొంటుంది : తహసీల్దార్



పెనుగంచిప్రోలు డిసెంబర్3 ప్రజాపాలన: మండలంలో అనిగండ్లపాడు గ్రామంలోరైతుల నుండి ధాన్యం కొ నుగోలు విషయంలో మానవతా దృక్పథంతో సహక రించాలని మిల్లర్ల ను కోరుతూ స్థానిక పిఎసిఎస్ అనిగండ్లపాడు గ్రామంలో రైతుల్ని ఉ దేశించి మండల త హసీల్దార్ మాట్లాడడం జరిగింది. అలాగే ఇటీవల ని వర్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలనే ఉదేశ్యంతో రంగు మారిన ధాన్యా న్ని, అలాగే మొలకెత్తిన గింజల్ని 10 శాతానికి పెంచుతూ వాటిని సైతం ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ప్రభు త్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు వివరించడం జరిగింది. కనుక రైతులు దిగులు చెందాల్సిన అవస రం లేదని,,ఈ అవకాశాన్ని రైతులందరు సద్వినియోగ పరుచుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ షాకీరు నిషా బేగం, అగ్రికల్చర్ ఆ ఫీసర్ లక్ష్మిరెడ్డి, పిఏసిఎస్ అధ్యక్షుడు పిడికిటి కో టే శ్వరరావు,రైతులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు,హెల్త్ ఇన్సూరెన్స్ రెన్యూవల్ సమయాని పెంచాలని కోరుతూ కలెక్టర్ ఇంతియాజ్‌కి వినతి సమర్పించిన ఏపిజేయఫ్



జగ్గయ్యపేట (ప్రజాపాలన) : జగ్గయ్యపేట మున్సిపల్ మీటింగ్ హాల్‌లో సమావేశానికి విచ్చేసిన కృష్ణా జిల్లా కలెక్టర్ ఇంతియాజ్ కి ఏపిజేయఫ్ జగ్గయ్యపేట కమిటీ పాత్రికేయు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాని సమర్పించారు. ఈ సంధర్భంగా కృష్ణా జిల్లా కలెక్టర్ ఇంతియాజ్,జాయింట్ కలెక్టర్ మాదవిలత,విజయవాడ సబ్ కలెక్టర్ గంధం చంద్రునితో ఏపిజేయఫ్ కమిటీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పాత్రికేయులు గత మూడు సంవత్సరాల నుండి కొత్త వారు ఎదురుచూస్తున్నారని,నేటికి ఆ అవకాశం ప్రభుత్వం కల్పించకపోయ్యే సరికి పలు ప్రభుత్వ పథకాలకు పాత్రికేయులు దూరమౌతున్నారని,వెంటనే ప్రభుత్వం షరతులు లేకుండా సంస్థలు గుర్తించిన పాత్రికేయులందరికి కొత్త అక్రిడేషన్ కార్డులను ఇవ్వాలని,పాత్రికేయులు ఎప్పటి నుండో ఎదురు చూస్తున్న ఇండ్ల స్థలాలను ముఖ్యమంత్రి డిశంబర్ 25 వ తేదిన లబ్ధిదారులకు రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చే దాంట్లో పాత్రికేయులందరికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని,హెల్త్ కార్డు రెన్యూవల్ ని 2021 డిశంబర్ చివర వరకు కొనసాగించాలని,కరోనా నేపధ్యంలో పాత్రికేయుల కుటుంబాలను ఆదుకోవడం కోసం నెలకి 15 వేల రూపాయల ప్రభుత్వం ఆర్థిక చేయూతనందించాలని, పాత్రికేయ యూనియన్ లోని సభ్యులకు అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా ప్రాతినిధ్యంతో అవకాశం కల్పించాలని కోరుతూ ఏపిజేయఫ్ జగ్గయ్యపేట కమిటీ సభ్యులు వ్రాతపూర్వకంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏపిజేయఫ్ జగ్గయ్యపేట కమిటీ అధ్యక్షులు కాకరపర్తి. రమేష్,కార్యదర్శి కళ్యాణపు సూర్యప్రకాశరరావు,ఏపిజేయఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మెటికల శ్రీనివాసరావు,కమిటీ సభ్యులు బేతు రంగా,గడ్డం రాంబాబు,చేని రాంబాబు,దండ రాకృష్ణ,బుర్రి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాట్ ఆక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు



జగ్గయ్యపేట (ప్రజాపాలన) : కృష్ణా జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం జగ్గయ్యపేట పట్టణంలో పలు ప్రభుత్వ కార్యక్రమాలు పై రివ్యూ నిర్వహించడానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఇంతియాజ్ కు పెనుగంచిప్రోలు మండలం నవాబ్ పేట గ్రామానికి చెందిన గింజుపల్లి చిన్న గోపాలరావు కుమారుడు రామ్మోహన్ రావు అతని తల్లి తో పాటు, కలెక్టర్ ను కలిసి ఎన్జీవో కాలనీ లో తన తండ్రి ప్రభుత్వం నుండి పట్టా పొంది ఇప్పటి వరకు తమ ఆధీనంలో ఉన్న ప్లాట్ ను రెండు నెలల క్రితం కొందరు వ్యక్తులు కబ్జా చేశారని, దీనిపై చర్య తీసుకొని తమకు న్యాయం చేయవలసిందిగా ఫిర్యాదు చేశారు, ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ కబ్జాలకు గురవుతున్న ఎన్జీవో కాలనీ పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ఆర్ రామకృష్ణ ను ఆదేశించారు, ఇదిలా ఉండగా జిల్లా స్థాయి అధికారి కలెక్టర్ ఈ ప్రాంతానికి వస్తుంటే కొందరి మీడియా మిత్రులకు మాత్రమే సమాచారం అందించారని లేకపోతే ఇంకా ఎక్కువ సంఖ్యలో ఎన్జీఓ కాలనీ బాధితులు కలెక్టర్ ను కలిసి తమ గోడు వినిపించే వారిమని ప్రజలు తెలియజేశారు.

## వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలి:ప్రజా సంఘాలు




వత్సవాయి (ప్రజాపాలన ప్రతినిధి) : వత్సవా యి మండల కేంద్రంలో ప్రజాసంఘాల పిలుపు మేర కు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ చట్టా ల ను రద్దు చేయాలని ఢిల్లీకి 96 వేలా ట్రాక్టర్ లతో కోటి మంది పైగా రైతులు దేశ వ్యాప్తంగా రైతులు చేస్తున్న పోరాటాన్ని ప్రభుత్వం పోలీసులు లాఠీచార్జి టియర్ గ్యాస్ ప్రయోగించి హింసాత్మకంగా మార్చే చర్యలు మానుకోవాలని మానుకోవాలని అలాగే జగ్గయ్యపేట నియోజకవర్గం లోని తుఫాన్ వల్ల ఎంత నష్టం జరిగిం దో వివరాలు సేకరించి నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఉ ద్యమాన్ని ఉధృతం చేస్తామని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకు లు జి నాంచారయ్య, బి రాము, టి రమేష్ , రాంబాబు ,కె కొండయ్య, వెంకటేశ్వర్లు, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా బహుమతి ప్రదానం




రాజుపాలెం ప్రజాపాలన : రాజుపాలెం మండలం గణపవరం గ్రామంలో చెమట లీలావతి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దూళిపాళ్ల సొసైటీ బ్యాంకు ఛైర్మన్ తోట లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. గ్రామ పెద్దలు మరియు విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం

### టిఫిన్ బాక్సులు పంపిణీ చేసిన వ్యాపారి ప్రసాద్ శెట్టి





గోనెగండ్ల ప్రజాపాలన న్యూస్ : ప్రతి ఒక్కరిలో నైపుణ్యం ఉంటుందని ప్రోత్సాహకం అందిస్తే వారికున్న ఆర్థిక సమస్యలను తట్టుకొని తమ వినూత్న ఆవిష్కరణలు వెలుగులోకి వస్తాయని అందులో దివ్యంగులు ముందుంటారని మండల విద్యాఅధికారి వినోద్ కుమార్ తెలిపారు, మండల కేంద్రమైన గోనెగండ్లలో గురువారంరోజు భవిత దివ్యంగుల పాఠశాలలో ఐఆర్పి అనురాధ, ఆదినారాయణమ్మ ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సంధర్భంగా మండల విద్యా అధికారి వినోద్ కుమార్ ప్రధానోపాధ్యాయులు శాంతిరాజు, మాట్లాడుతూ దివ్యంగులకు ఉపయోగపడే పరికరాలు అందిచడంలో ప్రభుత్వం ప్రోత్సహిస్తు వారు సాధారణ జీవితం గడిపేలా వాకింగ్ స్టిక్,కాలిబర్, వినికిడి యంత్రాలు,ట్రైసైకిళ్ళు, వంటివి పంపిణీ చేస్తున్నారని అన్నారు,దివ్యంగులకు ఆసరా నిచ్చి వారు గౌరవంగా జీవిస్తూ సాదారణ జనజీవనంలో భాగమై సమాన అవకాశాలు కల్పించి వారందరిని సమాజ అభివృద్ధిలో భాగం చేయాలనే లక్ష్యంతో ప్రపంచ వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్య ఉపాధి సామాజిక, ఆర్థిక సాంస్కృతిక పరంగా దివ్యంగుల ఎదుగుదల ను ప్రోత్సహించేలా ఈ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అన్నారు, అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని భవిత పాఠశాల విద్యార్థులకు వ్యాపారి ప్రసాద్ శెట్టి టిఫిన్ బాక్సులు పంపిణీచేశారు, దివ్యంగుల తల్లి తండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపించేలా కృషిచేయాలని ఉపాధ్యాయులు వారికి ప్రభుత్వం నుంచి వచ్చే పరికరాలు అందిస్తూ మంచి విద్యను అందిస్తారని,వారితో పాటు దివ్యంగులకు తమవంతు సహకారం అందిస్తామని అన్నారు,ఈ కార్యక్రమంలో ఫిజియోథేరఫీ అనురాధ, గానిగ బాషా, బస్టాండ్ స్కూల్ ఛైర్మన్ చెన్నకేశవులు,కళాకారులు కరుణాకర్, పాల్గొన్నారు.

## నిర్బంధాలతో ప్రజలను,ఉద్యమాలను అణగద్రొక్క లేరు-డా.చదలవాడ



నరసరావుపేట. ప్రజాపాలన : రాష్ట్రంలో ప్రస్తుతం బీహార్ తరహాలో అరాచక పాలన సాగుతోందని నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్-ఛార్జ్ డా౹౹చదలవాడ అరవింద బాబు వ్యాఖ్యానించారు.తెలుగుదేశం పార్టీ, ముస్లిం మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రస్తుత అధికార పక్ష పాలనకు నిరసనగా గురువారం “చలో అసెంబ్లీ” కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలలో భాగంగా బుధవారం రాత్రి టిడిపి నేతలను గృహ నిర్బంధంలో ఉండాలని నోటీసులు జారీ చేశారు. నంద్యాలలో సలాం కుటుంబం ఆత్మహత్యకు పాల్పడి నెల దాటినా నేటికి కూడా వారి కుటుంబానికి న్యాయం జరగలేదన్నారు. ప్రత్యేక హెూదా పై నాడు ఢిల్లీలో దీక్షలు చేపట్టిన మీ నోళ్లు నేడు ఎందుకు మూసుకు పోయాయని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టుకు పెంచిన అంచనాలకు కేంద్రం టిడిపి హయాంలో ఒప్పుకొని, నేడు పాత అంచనాలకు మాత్రమే నిధులు ఇస్తా%శీ% అని నిస్సుగుగా ప్రకటిస్తే కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసే దమ్ములేక అక్రమ కేసుల్లో అరెస్ట్ కు భయపడి పోలవరం భవిష్యత్తును అంధకారం చేశారన్నారు. ఇసుక దొరకని స్థితిలో పనులు కోల్పోయిన భవన నిర్మాణ కార్మికుడు స్వయంగా మంత్రి పై తాపీతో దాడి చేసే స్థితికి తెగబడ్డారంటే, రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల స్థితి ఎంత దయనీయంగా ఉన్నదో అర్థం చేసుకోవాలని తెలిపారు. మద్యనిషేధం పేరుతో వైసీపీ నేతలు పిచ్చి మందు తయారు చేస్తూ పేదల ఆరోగ్యా%శీ%తో చెలగాటమాడుతూ మహిళను మోసం చేశారు. టిడ్కో ఇళ్ళు ఉచితం అని ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసి, ప్రస్తుతం ఇళ్లకు డబ్బులు కట్టాలని పేదలను మోసం చేశారు. 5 డి.ఏలు పెండింగ్ పెట్టి %ూ.=.జ%. అమలు చేయకుండా, %జ౧ూ.ూ% ను రద్దు చేయకుండా ప్రభుత్వ ఉద్యోగులను మోసగించారని, వాల%శీ%టీర్లు సచివాలయల ఉద్యోగాల పేరుతో తాత్కాలిక ఉద్యోగాలిచ్చి యువతను మోసగించారని, పెట్టుబడిదారులను తరిమేసి పారిశ్రామిక ప్రగతిని అడ్డుకున్నారని, ఈ అసమర్థపాలనలో అన్ని వర్గాలు మోసపోయారని అందుకే ప్రజల పక్షాన ఛలో అసెంబ్లీకి పిలుపునిచ్చామని,పోలీసులతో ఉద్యమాలను అణగద్రొక్కలేరని తెలియజేశారు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 04, డిసెంబర్ 2020

# విశ్వసనీయత-క్రియాశీలత

పోలింగ్ ఘట్టం ముగిసాక సహజంగా ఫలితాల మీద ఊహాగానాలు జోరందుకుంటాయి. అందుకు విరుద్ధంగా ఓటింగ్ శాతం సగానికి తక్కువగా ఉండటం పట్ల మీడియాలో, సోషల్‌మీడియాలో రకరకాల వ్యాఖ్యానాలు చూస్తున్నాం. గ్రేటర్ హైదరాబాద్ కార్పోరేషన్ ఎన్నికల ప్రచారసరళి భావోద్వేగాలతో జోరుగా సాగింది. కానీ పోలింగ్ సరళి ఓటర్ల అనాసక్తిని తెలియజెప్పింది. ఓటుహక్కును వినియోగించుకోడం పౌరుల బాధ్యత అని చెప్పడం వినసొంపైన మాట. కానీ రాజకీయ ప్రక్రియలో విలువలనీ, సూత్రబద్ధ రాజకీయాలనీ త్రోసిరాజనే పార్టీల అనైతిక ధోరణి ప్రశ్నార్థకం. ప్రజాస్వామ్యంలో ఓటర్లకు మాత్రమే బాధ్యతలు, విధులు ఉంటాయా? రాజకీయపార్టీలకు వుండవా, ఎన్నికయిన అభ్యర్థులకు ఉండవా? అనే ప్రశ్నలు సోషల్‌మీడియాలో వెల్లువెత్తాయి. ఎన్నికల ప్రక్రియ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉపకరిస్తుందని చెబుతారు. అయితే తాము ప్రవచించే ప్రజాస్వామ్యం పట్ల రాజకీయపార్టీలకు నిబద్ధత ఉందా? అసలు ఆయా పార్టీలలో ప్రజాస్వామ్యం ఉన్నదా? రాజ్యాంగ సూత్రాలపై ఆయా పార్టీలకు ఉన్న గౌరవం ఏపాటిది? అనే ప్రశ్నలకు జవాబులు శూన్యం. మన దేశంలో చాలా రాజకీయ పార్టీలలో అంతర్గత ప్రజాస్వామ్యం లోపభూయిష్టం. గ్రామ స్థాయి నుంచి కేంద్రస్థాయి వరకు ఎన్నికల ద్వారా పార్టీ అధ్యక్షులని, కార్యవర్గాన్ని ఎన్నుకోవాలి. కానీ ఆ సంస్కృతి, పద్ధతి కనిపించవు. కేవలం వామపక్షాలు మాత్రమే ఇందుకు మినహాయింపు. సీపీఐ, సీపీఐఎం పార్టీలలో కేంద్రస్థాయిలోనూ, రాష్ట్రాల స్థాయిలోనూ నాయకులని మహాసభలు నిర్వహించి ఎన్నుకుంటారు. ఇది క్రమం తప్పక అమలయ్యే ప్రక్రియ. అధికారం కొందరు వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం కాకుండా సీపీఐఎం పార్టీ నిర్మాణానికి సంబంధించి చేపట్టిన సంస్కరణలు సకల రాజకీయ పార్టీలకు ఆదర్శప్రాయం. ఒక వ్యక్తి పార్టీ ప్రధాన కార్యదర్శిగా మూడు పర్యాయాలకు మాత్రమే పరిమితమయ్యే రీతిన పార్టీ నియమావళిని రూపొందించారు. ఇదే సూత్రం రాష్ట్ర కార్యదర్శులకు వర్తిస్తుంది. మూడుసార్లు ఆ బాధ్యతల్లో పనిచేశాక నాలుగోసారి పోటీ పడటానికి వీల్లేదు. కీలకమైన పదవుల్లో పనిచేసిన ఈ నేతల అనుభవ సామర్థ్యాన్ని వేరే పనుల కోసం పార్టీ ఉపయోగించుకుంటుంది. పార్టీ శ్రేణుల్లో ఎప్పటికప్పుడు కొత్త నాయకత్వం రూపొందుతుంది. కింది స్థాయి నుంచి కేంద్రస్థాయి వరకు అమలయ్యే ఈ ప్రజాస్వామ్య సూత్రం ఇతర పార్టీలలో కనిపించదు. ఈ దేశంలో వామపక్షాలు తప్ప మిగతా పార్టీలన్నిటా నామినేషన్ల సంస్కృతి చెలామణీలో వుంది. జాతీయపార్టీల్లో, ప్రాంతీయ పార్టీల్లో ఈ ధోరణి స్పష్టంగా చూడవచ్చు. నూరేండ్ల పైబడిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకోలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్నది. ఆ పార్టీలో అంతర్గత ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయి దశాబ్దాలు దాటింది. పార్టీ అధ్యక్షునికి సర్వ అధికారాలు అప్పగించే ధోరణి ఇందిరా గాంధీ హయాం నుంచి అమలవుతున్నది. పీసీసీ అధ్యక్షుల్ని ఆయా రాష్ట్రాల కాంగ్రెస్ కమిటీలు ఎన్నుకోవు. పార్టీ అధినేత నామినేట్ చేస్తాడు. శాసనసభ పక్షనేతల్ని సైతం పార్టీ అధ్యక్షుడే నామినేట్ చేయాలి. ఈ తరహా సంస్కృతి ఇపుడు బీజేపీకి పాకింది. మొదట్లో బీజేపీలో కొంతవరకు ఎన్నికల ప్రక్రియ అమలు జరిగినట్టు కనిపించినా, మోడీ–అమిత్‌షాద్వయం హయాంలో బీజేపీ?లో అంతర్గత ప్రజాస్వామ్యం కనుమరుగైంది. ఈద్వయానికి అనుకూలంగా వున్నవారికే పార్టీలో, పాలనలో పదవులు దక్కుతున్నాయి. ఇక ప్రాంతీయ పార్టీలన్ని కొందరు వ్యక్తుల, వారి వారసుల చట్రంలో కూరుకుపోయాయి. వారి కింద బానిసలుగా పడి వుండేందుకు సిద్ధపడిన వారు మాత్రమే పదవుల పందేరానికి అర్హులు. ఈవిధంగా అంతర్గత ప్రజాస్వామ్యం కొరవడిన పార్టీల వ్యవస్థలో ప్రజాస్వామ్యం, ఓటర్ల బాధ్యతల గురించి నీతులు చెప్పడం హాస్యాస్పదం. తమ ఓట్లతో గెలిచిన అభ్యర్థి అదే పార్టీలో కొనసాగుతాడన్న నమ్మకం ఓటర్లకు లేదు. ఎందుకంటే ఏ పార్టీ నుంచి గెలిచినా, చివరకు అధికార పార్టీ వైపు మొగ్గు చూపే ప్రజాప్రతినిధుల్ని చూస్తున్నాం. అలాగే అధికారం చేపట్టబోయే మరో పార్టీ వైపు చేరిపోయేవారు అనేకులు. ప్రతిపక్షమన్నదే లేకుండా చేసుకోవాలన్న కుటిల వ్యూహాల తీరుతెన్నులు గమనించాక ఎందుకు ఓటు వేయాలనే సందేహం ఓటర్లకు రాకమానదు. కర్నాటక, మధ్యప్రదేశ్‌ల లో అధికారంలో ఉన్న పార్టీల ఎమ్మెల్యేల్ని తన వైపు తిప్పుకొని అక్కడి ప్రభుత్వాల్ని కూల్చివేసిన బీజేపీ దుర్మార్గాన్ని గమనించాం. మహారాష్ట్రలో త్వరలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని అక్కడి బీజేపీ నేతలు బహిరంగంగానే చెబుతున్నారు. ఏమాత్రం బిడియపడకుండా ఫిరాయింపుల్ని ప్రోత్సహిస్తున్న అతి పెద్ద రాజకీయ పార్టీ బీజేపీ ఈ నాయకుల మాటల్ని విన్నాక ఓటర్లు పోలింగ్ బూత్‌కు వచ్చి ఓట్లు వేయాలని ఎందుకు అనుకుంటారు. అంతేగాక ఇక్కడ గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల అనంతరం మూడు నెలల్లో టీఆర్ఎస్ ప్రభుత్వం కూలిపోతుందని స్వయంగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడారు. ఇది బహిరంగంగా ఫిరాయింపుల్ని ప్రోత్సహించడం తప్ప మరొకటి కాదు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలని కూల్చివేసే కుతంత్రాలకు పాల్పడే పార్టీల వాచాలత్వానికి పరాకాష్ట ఇది. ఎవరు గెలిచినా, ధనం, బలం, ప్రలోభాలకు గురిచేసే తంత్రం ఉన్నవారే చివరకు అధికార పగ్గాలు చేపడతారు. ఈవిధమైన రీతి, రివాజు రాజకీయపార్టీల మాటల్లో, ఆచరణలో వ్యక్తమవుతుంటే ఓటు వేయాలనే ఉత్సాహం ఎందుకు వస్తుంది. నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ మారుతున్నామని కొందరు చెబుతారు. దేశ సమగ్రత కోసం, మోడీ నాయకత్వపటిమని చూసి బీజేపీలోకి వెళుతున్నట్టు ఇంకొందరు మాట్లాడుతారు. కానీ తమకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజల మనోభావాల గురించి పట్టించుకోరు. రాజకీయాల్లో విలువలు అంటూ ఒకటి ఉంటాయనే సంగతి మరిచారు. ఒక పార్టీ నుంచి గెలిచినవారు మరో పార్టీలోకి వెళ్ళడానికి ముందుగా తమ పదవికి రాజీనామా చేయాలనే కనీస విలువని పాటించడం లేదు. మరో పార్టీకి చెందిన వారిని తమ వైపు తిప్పుకోడం తగదన్న వైఖరి రాజకీయపార్టీలకీ లేదు. సిద్ధాంతాలు, సూత్రాలు, విలువలు అంటూ ఏమీ లేని రాజకీయ ప్రక్రియ విశృంఖలత్వం ముందు ఓటర్లు కుదేలయ్యారు. ఫిరాయింపుల చట్టం లోపభూయిష్టంగా ఉండటం ఒక కారణం. సంకల్పం ఉంటే దానిని సంస్కరించుకోడం సులువే. కానీ ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణంగా నడుచుకోవాలన్న స్ఫూర్తి రాజకీయ పార్టీలలో ప్రోదిచేయగలమా? ఈ నేపథ్యంలోనే రాజకీయ ప్రక్రియ పైన, రాజకీయాల తీరుతెన్నులపైన ఓటర్లలో నైరాశ్యం, నిర్లిప్తత అలుముకున్నాయి. ఓటు వేయని వారికి ప్రభుత్వాన్ని నిలదీసే హక్కు ఎక్కడిదని కొందరు అంటున్నారు. ఓటు వేయకపోవచ్చు. కానీ ప్రభుత్వాలకు పన్నులు కడుతున్నారు. ఇటు కేంద్రానికీ, అటు రాష్ట్రాలకీ పన్నులు కట్టనివారు ఏ ఒక్కరూ లేరు. ప్రజలంతా ప్రత్యక్ష, పరోక్ష పన్నులు చెల్లిస్తున్నారు. జీఎస్‌టీ అనేది ఒకటి ఉన్నా పెట్రోలు, డీజిలు, గ్యాస్ కొనుగోలు క్రమాన అటు కేంద్రానికీ, ఇటు రాష్ట్రాలకీ పన్నులు చెల్లిస్తున్నారు. రకరకాల పేర్లతో పెంచిన విద్యుత్ చార్జీలని కడుతున్నారు. కనుక ప్రభుత్వాలని ప్రశ్నిస్తారు. అధికారంలో ఉన్నవారి పెత్తందారీ దోపిడీని, దౌష్ట్యాన్ని నిలదీస్తారు. కుటిలత్వం, కపటత్వం, నిజాయితీరాహిత్యంతో కూడుకొన్న ఎన్నికల ప్రక్రియ మీద నిరసనతో, వ్యతిరేకతతో, అసహ్యంతో మాత్రమే ఓటర్లు పోలింగ్ బూత్‌లకు రావడం లేదు. 'ఎవరికి ఓటు వేసినా ఒరిగేదేముంది' అనే నిరాశాజనక పరిస్థితి దీనికి మూలం. పోలింగ్ బూత్‌కు రాని ఓటర్లంతా రాజకీయ కారణాలతో రాలేదనలేం. కొందరు ఇతరేతర కారణాల వల్ల ఓటింగ్‌కు దూరంగా ఉండి వుంటారు. అయితే రాజకీయవ్యవస్థ పైన విశ్వసనీయత కొరవడినందునే అనేకులు ఓటింగ్ ప్రక్రియకు దూరంగా ఉన్నారన్నది వాస్తవం. అంతమాత్రాన వారికి ఏ చైతన్యం లేదని తీర్మానించడానికి వీల్లేదు. ఓటింగ్ చైతన్యానికి భిన్నమైనది రాజకీయ చైతన్యం. ప్రజలు వివిధ రూపాల్లో సమస్యల మీద స్పందిస్తారు. పాలకుల అప్రజాస్వామిక విధానాల్ని నిరసిస్తారు. దేశరాజధాని ఢిల్లీలో బైఠాయించిన రైతుల ఉద్యమాలకు విభిన్న వర్గాల నుంచి లభిస్తున్న మద్దతే ఇందుకు దాఖలా. ఎన్నికలతో నిమిత్తం లేకుండా ప్రజాసమూహాలలో పని చేయడం ఇవాళ్టి అవసరం. మతశక్తులనీ, పాలకుల పెత్తందారీ పోకడల్ని నిరసించడం నిరంతరం ప్రజల్లో భాగమై పని చేయడం ద్వారానే సాధ్యం. పోలింగ్ సరళి పట్ల ఓటర్ల నిరాసక్తత ఈ విషయాన్ని తెలియజేస్తున్నది. ఈ వ్యవస్థ పట్ల జనాల్లో అలుముకున్న నిరాశా నిస్పృహలు నిర్లిప్తతకు దారి తీయకూడదు. నిర్దిష్ట చైతన్యంతో కూడిన ఉద్యమాల వైపు మలుపు తిరగాలి. ప్రజల మేలు కోసం, వ్యవస్థలో గణనీయమైన మార్పు కోసం పరిశ్రమించే వ్యక్తులకీ, శక్తులకీ ఇది సరైన సమయం. తమ కాలాన్ని, ఉద్యమశీలతను సంఘటిత ఉద్యమాల నిర్మాణానికి దారితీసేవిధంగా రూపొందించుకోడం అవసరం. ఒకవైపున గిడసబారిన రాజకీయ వ్యవస్థపై నిరాసక్తత, మరోవైపున న్యాయమైన డిమాండ్ల కోసం నిలబడి కలబడే ప్రజాశ్రేణుల చైతన్యం – జనం వైపు నిలబడేవారి నిబద్ధతనీ, కర్తవ్యాన్నీ గుర్తు చేస్తున్నాయి.

# స్కియాడ్‌కు పూర్వ వైభవం వచ్చేనా?





ప్రజా సైన్సు వేదిక రాష్ట్ర అధ్యక్షులు - డాక్టర్ యం.సురేష్ బాబు

అనంతపురం (ప్రజాపాలన) : రాయలసీమలో అత్యంత వెనుకబడ్డ అనంతపురం జిల్లాలో ఉపాధి మరియు ఉద్యోగ కల్పనకు ఊతం ఇచ్చేవిధంగా, పోటీ పరీక్షల్లో జిల్లాలోని పేద వెనుకబడిన, యస్ సి, యస్ టి విద్యార్థులు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెరుగు పడ్డానికి శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అనుబంధంగా ఇరవై ఐదు సంవత్సరాల క్రిందట శ్రీకృష్ణదేవరాయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అకడమిక్ డెవెలప్మెంట్ ఏర్పాటు చేయడమైనది. జిల్లా పాలనాధికారి కార్యాలయం ప్రక్కనే పక్కా భవనాలు, గ్రంధాలయం, కంప్యూటర్లు, చదువుకోవడానికి అనుకూలంగా స్టడీ సెంటర్లు, పత్రికలు, తరగతి గదులు ఉండేవి. గత ఐదు సంవత్సరాలుగా అధికారుల పాలకుల నిర్లక్ష్యానికి గురై నేడు శిథిలావస్థలో ఉంది. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు వేలకు వేలు ఫీజు సమర్పించుకోలేని పరిస్థితులలో మంచి వసతి, ఉత్తమ శిక్షణ, మరియు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో సలహాలు, శిక్షణ ఇచ్చే వారు. వందలాది మంది స్కియాడ్ లో శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకొని గేట్, బ్యాంకింగ్, వి ఆర్ వో, పోలిసు శాఖలో ఉద్యోగాలు సంపాదించారు. చాలామంది దాతలు ఫ్యాన్లు, కంప్యూటర్లు , టేబుల్, డెస్కులు , పుస్తకాలు ర్యాకులు దానం చేశారు. మూడు విశ్వవిద్యాలయాలు ఉండి చదువులకు కేంద్ర బిందువుగా ఉన్న అనంతపురం నగరంలో విద్యార్థుల ఉపాధి అవకాశాలు మెరుగు పడ్డానికి స్కియాడ్ లాంటి శిక్షణ సంస్థలు ఎంతో అవసరం. తక్షణమే స్కియాడ్ ను పునురుద్ధరించి అవసరమైన నిధులు కల్పించి పూర్వ వైభవం వచ్చేటట్లు ఉపకులపతి చర్యలు చేపట్టాలి. కనీసం దాతల ద్వారా నైనా స్టడీ సెంటరుగా ఏర్పాటు చేయాలి. సమాచార పత్రికలు, ఇంటర్నెట్ సదుపాయము కల్పిస్తే విద్యార్థులకు లాభం చేకూరుతుంది. తక్షణమే జిల్లా పాలనాధికారి మరియు ఉపకులపతి చొరవ చూపించాల్సిందిగా ప్రజా సైన్సు వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ముచ్చుకోట సురేష్ బాబు, రాష్ట్ర గెజిటెడ్ యస్ సి యస్ టి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఇంజినీర్ వి . రవిశంకర్, గౌతమ్ బుద్ధ డెవలప్మెంట్ సొసైటీ ఉపాధ్యక్షులు నాగేంద్ర ప్రసాద్, కార్యదర్శి వైష్ణవ శ్రీనాధ్ కోరుచున్నారు.

# స్వేచ్ఛ కోసం వీధుల్లోకి జనం!

పోలీసు చర్యలను చిత్రీకరించటాన్ని నేరంగా పరిగణిస్తూ ఫ్రెంచి ప్రభుత్వం చేసిన బిల్లును వ్యతిరేకిస్తూ శనివారం నాడు ఫ్రాన్సులో దేశవ్యాపితంగా ఃస్వేచ్ఛ కోసంః అనే నినాదంతో వంద చోట్లకు పైగా జరిగిన నిరసన ప్రదర్శనల్లో లక్షలాది మంది పాల్గొన్నట్లు వార్తలు వచ్చాయి. రాజధాని పారిస్‌లో జరిగిన ప్రదర్శనలో ప్రభుత్వం తగ్గించి చెప్పిన సంఖ్య ప్రకారమే 46 వేల మంది పాల్గొన్నారు. సాధారణంగా దానికి కొన్ని రెట్లు ఎక్కువ మంది ఉంటారని తెలిసిందే. దేశవ్యాపితంగా కేవలం లక్షా 33 వేల మంది మాత్రమే పాల్గొన్నట్లు పోలీసులు ప్రకటించగా ఐదు లక్షల మంది ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఃప్రపంచ భద్రతా చట్టంః (గ్లోబల్ సెక్యూరిటీ లా) పేరుతో ముందుకు తెచ్చిన అంశాల ప్రకారం పోలీసుల దౌర్జన్యాలను చిత్రీకరించిన పౌరులు, మీడియాను శిక్షించే అవకాశం ఉంటుందని తెలిసిందే. పారిస్‌లో పోలీసులు జరిపిన దాడిలో ఎఎఫ్‌పి వార్తా సంస్థకు ఫొటోగ్రాఫర్‌గా పని చేస్తున్న 24 సంవత్సరాల సిరియన్ యువకుడు అమీర్ అల్ హలబీ పోలీసు దెబ్బల కారణంగా తల మీద గాయాలతో ఆసుపత్రి పాలయ్యాడు. ఇతనితో పాటు ఉన్న మరో జర్నలిస్టు గాబ్రియెల్ ఎజార్డ్ మాట్లాడుతూ జర్నలిస్టులమని గుర్తించే అవకాశం ఉన్నా, జర్నలిస్టులమని కేకలు వేస్తున్నప్పటికీ పోలీసులు ఖాతరు చేయలేదని చెప్పాడు. ఈ బిల్లు తమను జైళ్లపాలు చేసేందుకు, పోలీసుల దుర్మార్గాలను జనానికి తెలియకుండా నిరోధించేందుకు తీసుకు వచ్చినట్లు జర్నలిస్టులు విమర్శిస్తున్నారు. కరోనా పేరుతో ప్రదర్శనలకు అనుమతి లేదని అధికార యంత్రాంగం ప్రకటించింది. అయితే శుక్రవారం నాడు కోర్టు వాటిని కొట్టివేసి ప్రదర్శనలకు అనుమతి ఇచ్చింది. అనిశ్చితి మధ్య ఇంత పెద్ద సంఖ్యలో జనం వీధుల్లోకి రావటం అక్కడి పరిస్థితి తీవ్రతను తెలుపుతోంది. రెండు ఉదంతాల్లో పోలీసుల తీరు దీనికి కారణంగా చెబుతున్నారు. గత సోమవారం నాడు జాతీయ అసెంబ్లీ ఆమోదించిన ఈ బిల్లు జనవరిలో ఎగువ సభ ఆమోదం పొందాల్సి ఉంది. దాని ప్రకారం ఎవరైనా ఒక పోలీసు అధికారి ముఖం కనిపించే విధంగా చిత్రీకరించిన ఫొటో, వీడియోలను ప్రదర్శిస్తే 45 వేల యూరోల జరిమానా మూడు సంవత్సరాల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. విధి నిర్వహణలో లేనప్పటికీ పోలీసులు బహిరంగ ప్రదేశాల్లో ఆయుధాలను కలిగి ఉండేందుకు ఎలాంటి అనుమతులు అవసరం లేదని, అనుమతితో నిమిత్తం లేకుండా నిరసనకారులను చిత్రీకరించేందుకు పోలీసులు డ్రోన్లను ఉపయోగించేందుకు చట్ట సవరణ అవకాశం కల్పిస్తోంది. ఈ బిల్లును ఆమోదించక ముందే పోలీసులు రెండు ఉదంతాల్లో ప్రవర్తించిన తీరు తీవ్ర నిరసనలకు దారి తీసింది. పచ్చ రంగు చొక్కాలతో నిరసన తెలిపిన వారి కళ్ల మీద కాల్పులు జరపటం, కొట్టటం, ఇతర శరీర భాగాలను చిత్ర హింసలకు గురిచేయటం వంటి దారుణాలకు పాల్పడినప్పటికీ గత రెండు సంవత్సరాలుగా ఒక్క పోలీసు మీద కూడా చర్యలు లేవు. వాటికి బదులు పోలీసులకు ప్రశంశా పతకాలను ప్రభుత్వం ప్రకటించటం జనానికి మరింత ఆగ్రహం కల్పించింది. పోలీసులు ఏం చేసినప్పటికీ కేసులు నమోదు చేయకుండా రక్షణ కల్పించేందుకు తాజా బిల్లును మక్రాన్ ప్రభుత్వం తీసుకు వచ్చింది. ఎనభై సంవత్సరాల వృద్ధురాలిపై బాష్ప వాయు గోళాన్ని విసిరి ఆమె మరణానికి, అదే విధంగా ఒక సంగీత కచ్చేరిపై దాడి చేసినపుడు ఒక యువకుడు నీళ్లలో మునిగి మరణించటానికి కారకుడైన పోలీసు దళ అధికారి అలాంటి పతకాలు పొందిన వారిలో ఉన్నాడు. సంగీత చిత్ర నిర్మాత జక్లెర్‌పై దాడితో సిగ్గుతో తల దించుకోవాల్సి వచ్చిందని స్వయంగా అధ్యక్షుడు మక్రాన్ ప్రకటించినప్పటికీ పోలీసులకు అపరిమిత అధికారాలను ఇవ్వటంతో జనంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. నలుగురిని సస్పెండ్ చేయటం, పోలీసు అత్యాచారాలపై విచారణకు ఆదేశించినప్పటికీ వారి మీద చర్యలు తీసుకుంటారన్న విశ్వాసం జనానికి లేదు. నేతి బీరలో నెయ్యి వంటి సోషలిస్టు పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పోలీసులకు అధికారాలను ఎక్కువగా ఇచ్చి ఉద్యమాలను అణచివేసింది. ఇప్పుడదే పార్టీ పోలీసులకు అధికారాలు ఇవ్వటాన్ని వ్యతిరేకిస్తూ సాగుతున్న ఆందోళనకు మద్దతు ఇస్తోంది. ప్రస్తుత అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మక్రాన్ గతంలో సోషలిస్టు పార్టీలో పని చేశాడు. ఆ పార్టీ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేస్తూ 2017 ఎన్నికల్లో పోటీ చేసేందుకు అంతకు ముందు సంవత్సరం రాజీనామా చేసి ఎన్ మార్చ్ (ముందడుగు) అనే పార్టీని ఏర్పాటు చేశాడు. దీనిలో వామపక్షంగా వర్ణితమయ్యే సోషలిస్టు పార్టీ, మితవాద పార్టీ అయిన రిపబ్లికన్ పార్టీ నుంచి అసంతృప్త జీవులను చేరదీసి మధ్యేవాద పార్టీ పేరుతో రంగం లోకి వచ్చాడు. నేషనల్ ఫ్రంట్ పేరుతో ఉన్న పచ్చి మితవాద పార్టీ నాయకురాలు మారినే లీపెన్ మీద 2017 ఎన్నికల్లో మక్రాన్ ఘన విజయం సాధించాడు. అప్పటి నుంచి కార్మికవర్గం పెద్ద ఎత్తున తమ సమస్యల మీద ఉద్యమిస్తున్నది. పసుపు చొక్కాల పేరుతో వినూత్న రీతిలో ఆందోళనలు తలెత్తాయి. కరోనా కారణంగా ఉద్యమాలు పెద్దగా జరగకపోయినా ఇటీవలి కాలంలో తిరిగి ప్రారంభమయ్యాయి. ఇటీవల జరిగిన ఉగ్రవాదుల దాడులతో ఇతర అనేక దేశాధినేతల మాదిరే ముస్లిం వ్యతిరేకతను రెచ్చగొడుతున్నారనే విమర్శలు మక్రాన్‌పై వచ్చాయి. ఉగ్రవాదాన్ని అణచే పేరుతో తీసుకుంటున్న చర్యలు ప్రజాస్వామిక హక్కులకు ముప్పు తెస్తున్నాయి. ఈ పరిణామం గురించి గతంలో మక్రాన్‌కు మద్దతు ఇచ్చిన 33 మంది ప్రముఖులు ఒక బహిరంగ లేఖ రాశారు. ఈ దాడిని అనుమతించటం నయా ఫాసిస్టు తీవ్రవాదుల కలలను సాకారం చేయటమే, దేశాన్ని పోలీసు రాజ్యంగా మార్చటమే అని వారు పేర్కొన్నారు. ఈ చర్యలను అన్నిరకాల మితవాదులు బలపరిచారు. వలసల పేరుతో ముస్లింలను అనుమతిస్తున్నారని వారు విమర్శిస్తున్నారు. పారిస్ నగర శివార్లలో ఒక టీచరు తల నరికివేయటం, తరువాత ఒక చర్చిలో మూడు కత్తి పోటు ఘటనలు జరిగాయి. వీటిని చూపి ముస్లిం వ్యతిరేకతను పెద్ద ఎత్తున రెచ్చగొడుతున్నారు. పోలీసులకే కాదు. మిలిటరీకి కూడా రక్షణ చర్యలను వర్తింప చేయాలని నేషనల్ పార్టీ కోరుతోంది. అధ్యక్షుడు మక్రాన్ పాలనా కాలంలో పోలీసు దాడులు పెరిగినట్లు అధికారిక వివరాలే వెల్లడిస్తున్నాయి. గత ఏడాది జూన్ నుంచి ఇప్పటి వరకు 2,448 మంది ప్రదర్శకులు గాయపడ్డారు. గతంలో ప్రదర్శనల సమయంలో పోలీసులు కాపలా కాయటం గురించి ఎక్కువగా కేంద్రీకరించే వారు ఇటీవలి కాలంలో ప్రదర్శకులను అవసరమైతే అడ్డుకోవాలన్న వైఖరి కారణంగా ఇంత పెద్ద సంఖ్యలో గాయాలైనట్లు భావిస్తున్నారు. ఇది పోలీసుల మీద చర్యలు తీసుకోవాలనే డిమాండ్‌ను ముందుకు తెచ్చింది. ఈ నేపథ్యంలో వారిని కాపాడేందుకు పోలీసుల ముఖాలు కనిపించే విధంగా దృశ్యాల చిత్రీకరణను నేరంగా పరిగణిస్తూ ప్రభుత్వం బిల్లును తెచ్చింది. నిరుద్యోగం, దారిద్ర్యం, అసమానతలకు వ్యతిరేకంగా గౌరవప్రదమైన ప్రవర్తనను కోరుతూ డిసెంబరు ఐదు నుంచి 11వ తేదీ వరకు ప్రజా సమీకరణ వారాన్ని పాటిస్తున్నట్లు ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది. ఆరోగ్య సంక్షోభాన్ని కరోనా ముందుకు తెచ్చింది. దాని నివారణకు కుటుంబ వనరులన్నింటినీ ఖర్చు చేయాల్సి వచ్చింది. పదహారు శాతం ఆదాయం పడిపోయింది. ఎనభై లక్షల మంది ఆహార సహాయం కోసం ఎదురు చూడాల్సి వచ్చింది. డెబ్బయి లక్షల మందికి ఉపాధి పోవటం లేదా స్థిరమైన ఉపాధి కపోలీసు రాజ్యం దిశగా గత సోమవారం నాడు జాతీయ అసెంబ్లీ ఆమోదించిన ఈ బిల్లు జనవరిలో ఎగువ సభ ఆమోదం పొందాల్సి ఉంది. దాని ప్రకారం ఎవరైనా ఒక పోలీసు అధికారి ముఖం కనిపించే విధంగా చిత్రీకరించిన ఫొటో, వీడియోలను ప్రదర్శిస్తే 45 వేల యూరోల జరిమానా మూడు సంవత్సరాల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. విధి నిర్వహణలో లేనప్పటికీ పోలీసులు బహిరంగ ప్రదేశాల్లో ఆయుధాలను కలిగి ఉండేందుకు ఎలాంటి అనుమతులు అవసరం లేదని, అనుమతితో నిమిత్తం లేకుండా నిరసనకారులను చిత్రీకరించేందుకు పోలీసులు డ్రోన్లను ఉపయోగించేందుకు చట్ట సవరణ అవకాశం కల్పిస్తోంది. ఈ బిల్లును ఆమోదించక ముందే పోలీసులు రెండు ఉదంతాల్లో ప్రవర్తించిన తీరు తీవ్ర నిరసనలకు దారి తీసింది. పచ్చ రంగు చొక్కాలతో నిరసన తెలిపిన వారి కళ్ల మీద కాల్పులు జరపటం, కొట్టటం, ఇతర శరీర భాగాలను చిత్ర హింసలకు గురిచేయటం వంటి దారుణాలకు పాల్పడినప్పటికీ గత రెండు సంవత్సరాలుగా ఒక్క పోలీసు మీద కూడా చర్యలు లేవు. వాటికి బదులు పోలీసులకు ప్రశంశా పతకాలను ప్రభుత్వం ప్రకటించటం జనానికి మరింత ఆగ్రహం కల్పించింది. పోలీసులు ఏం చేసినప్పటికీ కేసులు నమోదు చేయకుండా రక్షణ కల్పించేందుకు తాజా బిల్లును మక్రాన్ ప్రభుత్వం తీసుకు వచ్చింది. ఎనభై సంవత్సరాల వృద్ధురాలిపై బాష్ప వాయు గోళాన్ని విసిరి ఆమె మరణానికి, అదే విధంగా ఒక సంగీత కచ్చేరిపై దాడి చేసినపుడు ఒక యువకుడు నీళ్లలో మునిగి మరణించటానికి కారకుడైన పోలీసు దళ అధికారి అలాంటి పతకాలు పొందిన వారిలో ఉన్నాడు. సంగీత చిత్ర నిర్మాత జక్లెర్‌పై దాడితో సిగ్గుతో తల దించుకోవాల్సి వచ్చిందని స్వయంగా అధ్యక్షుడు మక్రాన్ ప్రకటించినప్పటికీ పోలీసులకు అపరిమిత అధికారాలను ఇవ్వటంతో జనంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. నలుగురిని సస్పెండ్ చేయటం, పోలీసు అత్యాచారాలపై విచారణకు ఆదేశించినప్పటికీ వారి మీద చర్యలు తీసుకుంటారన్న విశ్వాసం జనానికి లేదు.

## జగ్గయ్యపేట యన్.జి.ఒ కాలనీ సమస్యను పరిష్కారించాలని కోరుతూ సిపిఐ పార్టీ కలెక్టర్ ఇంతియాజ్‌కి వినతి



జగ్గయ్యపేట -(ప్రజాపాలన) : జగ్గయ్యపేట పట్టణంలో యన్.జి.ఒ కాలనీ 1980-1981లో ప్రభుత్వం కేటాయించిన ఉద్యోగుల 271 లబ్ధిదారుల పేర్లను బహిర్గతం చేసి ఉద్యోగంలో రిటైర్డ్ అయిన ముసలి వారిని ఆర్థికంగా నష్టపోకుండా ఆదుకోవాలని,కృష్ణా జలాల ప్రాజెక్ట్ పూర్తి అయిందని త్రాగు నీరుగా వెంటనే పట్టణ ప్రజలకి అందించాలని,సుమారు 50 కిలో మీటర్ల మేర రోడ్ల డ్యామేజ్ ను సరిచేయాలని,టిట్కో గృహాల లబ్ధిదారులకు ఇండ్లను పూర్తి స్థాయిలో కేటాయించి,మౌలిక సదుపాయాలు కల్పించాలని,ఎండో మెంట్ పరిధిలో గల నియోజక వర్గ దేవస్థానాలలో వేలం పాటలు ఆగటంతో ప్రభుత్వ ఆదాయం గండిపడుతుందని వెంటనే వేలం పాటలు పెట్టాలని,అదే విధంగా యన్.జి.ఒ కాలనీ సమస్యను, 1980-1981 ఉద్యోగుల లబ్ధిదారుల జాబితా ప్రకటించకపోతే మరియు వారికి ప్రభుత్వం అండగా నిలబడకపోతే వారి తరుపున ఆందోళనలు సిపిఐ పార్టీ గా చేస్తామని సిపిఐ మండల కార్యదర్శి అంబోజీ శివాజీ,సిపిఐ నాయకులు మెటికల శ్రీనివాసరావులు కృష్ణా జిల్లా కలెక్టర్ ఇంతియాజ్‌కి వినతి పత్రం సమర్పించారు.

## రైతులపై కేంద్ర... రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి పై నిరసన



సత్తనపల్లి ప్రజా పాలన : సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రైతుల పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి పై నివసిస్తు పట్టణ అధ్యక్షుడు జ్ఞాన రాజ్ పాల్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో %ూజజ% కార్యదర్శి %వీ%. వేదాద్రి మాట్లాడుతు రైతు ప్రయోజనాల కు నష్టం వాటిల్లే రీతి లో పార్లమెంటులో ఆమోదించిన 3 వ్యవసాయ బిల్లులను రద్దు పరచుకోవాలని డిమాండ్ చేస్తూ పార్లమెంటు ముట్టడికి భారత దేశ వ్యాప్తంగా రైతులు ఢిల్లిని చుట్టుముట్టగా వారిని ఢిల్లీలోకి రాకుండా పోలీస్ వారి బలప్రయెగాన్ని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాన్ని కాంగ్రెస్ పార్టీ నిరశిస్తుందని అన్నారు.రైతుల ప్రయోజనాల ను అడ్డుకున్న ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాగించలేదని జ్ఞాన రాజ్ పాల్ అన్నారు. 3 వ్యవసాయ బిల్లులను పార్లమెంటు లో మొదటిసారిగా అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీ అని ,అలాగే ఢిల్లీలో కోటి 20 లక్షల మంది రైతులు పోరాడుతున్నరని పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.జానీ ఖాజావలి అన్నారు. రాష్ట్రంలో నివర్ తుఫాన్ వల్ల రైతులకు,కౌలురైతులకు చాలా నష్టపోయారని వారికి వెంటనే రూ 35,000/బి లు నష్ట పరిహారం ఇవ్వాలని సీనియర్ నాయకుడు చాన్ బాష డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలు పట్టించుకోకుండ రైతుల నడ్డి విరగొట్టారని ముప్పా ళ్ళ మండల అధ్యక్షులు మిక్కిలినేని నాగేశ్వరరావు ఆవేదన వేలి బుచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయదారులను పట్టించుకోకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకొని రైతులను నష్ట పరుస్తున్నారని నకరికల్లు %గ్రూజ% అభ్యర్థి షేక్ సైధా ధ్వజమెత్తారు. ఇంకా ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త లక్ష్మయ్య, సేవాదళ్ మోహన్ రావు, మాబు వలి, జెట్టీ శేఖర్ తది తరులు హాజరయ్యారు.

## ఏడాదిన్నర వైసిపి పాలనలో ఆర్భాటపు ప్రకటనలు తప్ప అభివృద్ధి శూన్యం!

**- గురజాల మాజీ ఎమ్మెల్యే 'యరపతినేని'**



పిడుగురాళ్ల, డిసెంబరు 3 ప్రజాపాలన: రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం దాటినా కూడా ఆర్భాటపు ప్రకటనలు తప్ప ఇంతవరకు ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరుగలేదంటే అతిశయోక్తి కాదని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి శైలి చూస్తుంటే పనితక్కువ ఆర్భాటం ఎక్కువగా కనిపిస్తోందని, దానికి ఉదాహరణ ఇటీవల బైపాస్ విషయంలో చేస్తున్న హడావుడి చూస్తుంటే ప్రజలను ఏ విధంగా తప్పుదారి పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారో అర్థమవుతుందన్నారు. పిడుగురాళ్ల బైపాస్ పనులు టిడిపి హయాంలోనే 90 శాతం పనులు పూర్తిచేయడం జరిగిందని, 40 ఎకరాల భూసేకరణ చేసి 30 కోట్ల రూపాయలు డబ్బులు రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. 90 శాతం తారురోడ్డు కూడా వేయడం జరిగిందని, రైల్వేట్రాక్‌పై బ్రిడ్జి నిర్మించడానికి అనుమతులు కూడా టిడిపి హయాంలోనే తీసుకురావడం జరిగిందన్నారు. ఇప్పుడు చేయాల్సింది కేవలం కొండమోడు ప్రాంతంలోని 3 ఎకరాల భూసేకరణ మాత్రమే మిగిలివుందని, దానిని పూర్తిచేసి బైపాస్ మొత్తం క్లియర్ అవుతుందన్నారు. అనుమతులు ఎలాగూ వున్నాయి కావున రైల్వేబ్రిడ్జి పనులు మొదలుపెట్టి బైపాస్ పనులు పూర్తి చేస్తే బాగుంటుందన్నారు. ఎన్నికల ముందు వైసిపి అధికారంలోకి వస్తే 6 నెలల్లో బైపాస్ పనులు పూర్తిచేస్తామని ప్రగల్బాలు పలికి ఏడాదిన్నర కాలం గడిచినా కూడా ఇంతవరకు పనులు చేపట్టకపోవడం మీ చేతకానితనానికి నిదర్శనమన్నారు. టిడిపి అధికారంలో వున్నప్పుడు మంజూరు కాకపోయినా పట్టణంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాంట్రాక్టర్‌తో మాట్లాడి ఆనాడు 5 కోట్ల రూపాయలతో పట్టణంలో రోడ్డు వేయించడం జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పిల్లల తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు పిల్లలు ప్రమాదాల బారిన పడకుండా వుండేందుకు బ్రాహ్మణపల్లి హైస్కూల్ వద్ద అండర్‌పాస్‌ను నిర్మించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీవారు చేసిన తప్పును మేము సరిదిద్దటం జరిగిందన్నారు. బైపాస్ పనులు చేయవలసింది రాంకీ సంస్థ వారు మీ పార్టీ ఎంపి అయినప్పటికీ మీరు పనులు చేయించలేకపోవడం దారుణమన్నారు. పైగా టోల్‌గేట్లు మూసివేస్తాం...టోల్ ఆపివేస్తాం...రోడ్లు దిగ్బంధనం చేస్తాం అని చెబుతుంటే దానికి ఏమనాలో మీరే ఆలోచించుకోవాల్సిన అవసరం వుందన్నారు. అదేవిధంగా టిడిపి హయాంలోనే పిడుగురాళ్ల పట్టణానికి 100 కోట్ల రూపాయలతో డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు మంజూరైతే టెండర్లు కూడా పిలవడం జరిగిందని, ఇంతవరకు ఆ పనులు పూర్తిచేయలేకపోయారన్నారు. పట్టణానికి 6 నెలల్లో మంచినీరు అందిస్తామని ఎన్నికల ముందు ప్రగల్బాలుపలికిన వైసిపి ఎమ్మెల్యేలు ప్రకటనలు తప్ప నియోజకవర్గంలో ఇంతవరకు తట్టెడు మట్టి కూడా పోసిన పాపాన పోలేదని మాజీఎమ్మెల్యే యరపతినేని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ఆర్భాటపు ప్రకటనలు మానుకొని అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన సూచించారు.

## 'వార్డు సమస్యలపై కమిషనర్ డా.శ్రీమతి.సృజనకు విన్నవిస్తున్న బిసి కార్పరేషన్ డైరెక్టర్ యువశ్రీ!




విశాఖపట్నం (ప్రజాపాలన) : గ్రేటర్ జీవిఎంసీ 69వ వార్డు పరిదిలోని దశాబ్ధకాలంగా పలు సమస్యలపై సతమతమవుతున్న స్థానిక ప్రజల ఇబ్బందులను వినతిపత్రంను జీవిఎంసీ కమీషనర్ డాక్టర్ జి సృజనకు అందజేశారు, విజ్ఞాపన పత్రాన్ని ఆశాంతం పరిశీలించిన జి.సృజన ఆ సమస్యలను అతిత్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని హామిని ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ వార్డు అభ్యర్థి బోగాది సన్యాసి రావు(సన్ని) జిల్లా ఎస్సీ విజిలెన్స్ నాయకులు జోసెఫ్, వార్డు బిసి అధ్యక్షులు మళ్ళ కుమార్, వైయస్ఆర్సీపీ సీనియర్ వార్డు నాయకులు పాల్గొన్నారు.

## అగ్నిబాధితులకు యం.పి.డి.ఓ.,సిబ్బంది చేయూత



ఘంటశాల, ప్రజాపాలన : బుధవారం మండల కేంద్రమైన ఘంటశాల పెద్దగూడెంలో విద్యుదాఘాతంతో నాలుగు కుటుంభాలు పూర్తిగా అగ్ని ఆహుతి అయిన విషయం విధితవే. ఘంటశాల గ్రామ పంచాయితీ ప్రత్యేకాధికారి, స్థానిక యం.పి.డి.ఓ. కె.వి.సుబ్బారావు ,ఈ.ఓ.పి.ఆర్డీ గుత్తికొండ కిషోర్, కార్యదర్శి బోలెం అర్జునరావు, పంచాయితీ జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ నయూమ్ స్పందించి వారి ఆధ్వర్యంలో రూ. 13,000 విలువ గల 2 ఇనుప మంచాలు, 2 గ్యాస్ స్టవ్‌లు, 8 కుర్చీలు, 8 దుప్పట్లు, 8 దిండ్లు తదితర గృహోపకరాణాలతో పాటు, 4 బాధిత కుటుంభాలకు రూ. 7,500 నగదును యం.పి.డి.ఓ. చేతుల మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా యం.పి.డి.ఓ. మాట్లాడుతూ ఈ అగ్ని ప్రమాదంలో జరిగిన నష్టం ఎవ్వరూ కూడా పూడ్చ లేనిదనీ, కట్టుబట్టలతో రోడ్డుమీద నిలబడటం ఎంతో బాధాకరమనీ, ఇలాంటి సంఘటనలు జరగటం చాలా విచారకరమన్నారు. ప్రతి ఒక్కరూ అగ్నిబాధితును స్వచ్ఛందంగా ఆదుకోవాలనీ, స్వచ్ఛంద సంస్థలు, యన్.ఆర్.ఐలు, గ్రామప్రముఖులు అగ్ని బాధితులకు చేయూతనిచ్చి అదుకోవాలనీ మండల ప్రజలకు యం.పి.డి.ఓ.కె.వి.సుబ్బారావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వై.సి.పి. మండల కన్వీనర్ వేమూరి వెంకట్రావ్, యువనాయకులు వేమూరి ప్రవీణ్, అమ్మనాన్న ట్రస్టు భక్తపాల్, భక్తవిజయ్, వలంటీర్లు, సచివాయల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల స్వాభిమానాన్ని పెంపొందిటమే ప్రభుత్వ లక్ష్యం - ఇన్‌చార్జి యం.ఈ.ఓ. శివశంకరరావు



ఘంటశాల, ప్రజాపాలన: దివ్యాంగులు స్వాభిమానాన్ని పెంపొందించటవే ప్రభుత్వ లక్ష్యమనీ ఘంటవాల ఇన్‌చార్జి యం.ఈ.ఓ. యన్.శివశంకరరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఘంటశాలలోని నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవానికి ఇన్‌చార్జి యం.ఈ.ఓ. హాజరై ప్రసంగిస్తూ దివ్యాంగులు చైతన్య దివిటీలనీ, పుట్టుక వెక్కిరించినా, విధి వంచించినా సమాజంలో తనదైన శైలిలో దివ్యాంగులు ముందుకు సాగుతూ ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నారనటానికి ఏమాత్రం అతిశయోక్తి లేదనీ ఘంటశాల ఇన్‌చార్జి యం.ఈ.ఓ. అన్నారు. దివ్యాంగులను సానుభూతితో కాకుండా సామాజిక దృక్పందంతో చూడాలన్నారు. సమగ్ర శిక్షణా అభియాన్ ద్వారా ప్రత్యేకావసరాలు గల చిన్నారులకు పలు ప్రత్యేక పధకాలు ప్రభుత్వం అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైయస్..జగన్మోహనరెడ్డి ప్రభుత్వం దివ్యాంగుల ఉన్నతి కోసం నిరంతరం పర్యవేక్షిస్తూ, నెలనెలా పలువిధాలుగా నగదు ఇస్తూ విద్యోన్నతికి తోర్పాటును ఇస్తుందన్నారు. ఐరాస 1992 లో తీర్మానం ప్రకారం ఏటా డిసెంబర్ 3 న అంతర్జాతీయ దినోత్సవం జరుపుకోవటం జరుగుతుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాలకంటే ముందుగానే భారత ప్రభుత్వం ఐరాస తీర్మానాన్ని 2007 అక్టోబర్ 7 న ఆమోదించటం జరిగిందన్నారు. వికలాంగులు, ఇతరులతో సమానంగా జీవించే హక్కును, భద్రతను, స్వాభిమానాన్ని పెంచటమే ఈ తీర్మాన లక్ష్యం అన్నారు. దీనిని పరిగణంలోని ప్రభుత్వాలు తీసుకునే ఈ భవిత సెంటర్లు ద్వారా చిన్నారులకు విద్యను అందించటం పలు సంక్షేమ పథకాలు అమలు పరచటం జరుగుతుందనీ ప్రతి ఒక్క తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలనీ ఇన్‌చార్జి యం.ఈ.ఓ. యన్. శివశంకరరావు అన్నారు.ముందుగా దివ్యాంగులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఐ.ఈ.ఆర్.పి. జి. శ్రీకాంత్, సి.ఆర్.పి.లు, యం.ఆర్.పి.స్టాఫ్ విద్యార్థుల తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జలధీశ్వర స్వామి హుండీ ఆదాయం రూ. 1,06, లక్షలు



ఘంటశాల, ప్రజాపాలన: మండల కేంద్రమైన ఘంటశాలలో వేంచేసి యున్న శ్రీబాలపార్వతీసవేత జలధీశ్వరాలయం హుండీని ఆలయ ఈ.ఓ. సి.హెచ్.సుధాకరరావు ఆధ్వర్యంలో గురువారం లెక్కించటం జరిగింది. ఈ సందర్భంగా ఈ.ఓ. సుధాకరరావు మాట్లాడుతూ 3 నెలల 15 రోజులకు గానూ రూ. 1,06,581 లక్షలు వచ్చినట్లు తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో వై.సి.పి. మండల కన్వీనర్ వేమూరి వెంకట్రావ్, యువనాయకులు వేమూరి ప్రవీణ్, ఆలయ పూజారి చావలి కృష్ణకిషోర్ దర్మకర్తల మండలి సభ్యులు జి. దశరధరామయ్య, వడ్లమూడి శారధ, ఎ.భాస్కరరావు, జి. కోటేశ్వరమ్మ, కె.సౌజన్య, జి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక సిబ్బంది శ్రమ శ్లాఘనీయం -భౌద్ధబిక్షువు పూజ్య బంతేజి



ఘంటశాల, ప్రజాపాలన: మొవ్వ అగ్ని మాపక సిబ్బంది శ్రమ శ్లాఘనీయమనీ ప్రముఖ భౌద్ధబిక్షువు పూజ్య దమ్మదజ బంతేజి అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఘంటశాలలోని భౌద్ధక్షేత్రంలో ప్రముఖ భౌద్ధబిక్షువు దమ్మ దజ బంతేజి మాట్లాడుతూ ఇటీవల కురిసన భారీ వర్షాలకు భౌద్ధస్థూపంలో వర్షపు నీరు నిల్వ ఉండిపోవటంతో అగ్నిమాపక రీజినల్ అధికారి శ్రీనివాసులు, జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు మొవ్వ అగ్ని మాపక అధికారి యన్.రాంబాబు, సిబ్బంది మూడు రోజుల పాటు భౌద్ధస్థూపంలో నిలిచిన నీటిని ఎంతో శ్రమించి బయటకు తరలించటం జరిగిందన్నారు. నావంతు కృషిగా అగ్నిమాపక సిబ్బందిని అభినందిస్తూ చిరు సత్కారం చేసినట్లు ఆయన తెలిపారు. ముందుగా వారికి భౌద్ధమంత్రోశ్చరణతో కండువాలు కప్పి వారిని సన్మానించటం జరిగింది. కార్యక్రమంలో యం. యోగానంద్, ఏడుకొండలు, కృష్ణమూర్తి, ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## '72వ వార్డులో లబ్దిదారులకు "జగనన్న తోడు"ఐడి కార్డులను అందజేసిన:సిరట్ల వాసు!.



విశాఖపట్నం (ప్రజాపాలన) : జీవిఎంసీ 72వ వార్డులో వైయస్ఆర్సీపీ కార్పొరేటర్ అభ్యర్థి సిరట్ల శ్రీనివాస్(వాసు) ఆధ్వర్యంలో అఫీషియల్ కాలనీలోగల వార్డు సచివాలయంలో 54 మంది అర్హులకు "జగనన్న తోడు"ఐడి కార్డులు, సర్టిఫికెట్లను అందజేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ ముఖ్య నాయకులు రమణారెడ్డి, వాసవి నాయుడు, నిర్మల, అప్పారి శ్రీనివాస్ మరియు సచివాలయం సిబ్బంది వెల్ఫేర్ జాకబ్, ఉమెన్ ప్రొటెక్షన్ చంద్రిక, ప్లానింగ్ మాణిక్యం, విఆర్ఓ అంజీ, వాలంటీర్స్ ఎం వరలక్ష్మి, పార్వతి, వసంత, కుమారి, కళ్యాణి, జి వరలక్ష్మీ, కిరణ్, స్వాతి, వార్డు మహిళలు, సచివాలం సిబ్బంది, వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ తలపెట్టిన చలో అసెంబ్లీ



రాజుపాలెం ప్రజా పాలన : అడ్డుకునేందుకు పోలీసులు రాజుపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అంచుల నరసింహారావుని హౌస్ అరెస్ట్ చేసినారు. అంచుల వారిపాలెం గ్రామంలో అంచుల నరసింహారావు ఇంటి వద్ద రాజుపాలెం మండల పోలీసులు పిసిలు కనకరాజు. సుధాకర్‌లు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## న్యాయవాది చంద్రకళకు సన్మానం




పిడుగురాళ్ల, డిసెంబరు 3 ప్రజాపాలన : లాయర్స్ డేను పురస్కరించుకొని కారంపూడి వాసవిక్లబ్ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల లాయర్స్ బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ పెండ్యాల చంద్రకళను గురువారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ రీజియన్ చైర్మన్ భవిరిశెట్టి రామారావు ముఖ్యఅతిధిగా పాల్గొని లాయర్స్ డే సందర్భంగా పిడుగురాళ్లకు చెందిన లాయర్ పెండ్యాల చంద్రకళను దుశ్శాలువాతో, పూలబొకెతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సముద్రంలో ఛేజింగ్!

### వాడరేవు సముద్ర తీరంలో బోట్లపైనే గొడవ పడుతున్న మత్స్యకారులు

ఒంగోలు (ప్రజాపాలన) : సముద్రంలో చేపలు, రొయ్యల విషయంలో చీరాల మండలంలోని పలు గ్రామాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో రెండు గ్రూపులుగా విడిపోయిన పలు గ్రామాల మత్స్యకారులు సముద్రంలో పలుమార్లు చేపల వేట చేసుకుంటూనే గొడవలకు దిగుతూ వచ్చారు. అది కాస్తా చిలికి చిలికి గాలివానలా మారి ఒక గ్రామం మత్స్యకారుల వలలను, బోట్లను మరో గ్రామానికి చెందిన మత్స్యకారులు తీసుకెళ్లడంతో ఘర్షణలు తారస్థాయికి చేరాయి. ఆ తరువాత తీసుకెళ్లిన బోట్లు, వలలకు చెందిన గ్రామస్తులు ఇతర గ్రామాలకు చెందిన బోట్లను, వలలను తీసుకెళ్లడంతో మత్స్యకారుల మధ్య గొడవ కాస్తా గ్రామాల మధ్య గొడవగా మారింది. దీంతో గ్రామాల వారీగా ఒకరిపై ఒకరు చీరాల, ఈపూరుపాలెం పోలీస్‌స్టేషన్‌లలో కేసులు పెట్టుకునే స్థాయికి చేరుకుంది. దీంతో గ్రామాల మధ్య నెలకొన్న ఘర్షణలు తీవ్రరూపం దాల్చడంతో ఆ గ్రామాల మధ్య పంచాయతీ జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ కార్యాలయానికి చేరుకుంది. దీంతో బుధవారం ఒంగోలులోని మత్స్యశాఖ జేడీ కార్యాలయంలో ఓడరేవు గ్రామానికి చెందిన మత్స్యకారులను, రెండవ వర్గానికి చెందిన కఠారివారిపాలెం, రామచంద్రపురం, పొట్టిసుబ్బయ్యపాలెం గ్రామాలకు చెందిన మత్స్యకారులతో మత్స్యశాఖ అధికారులు, పోలీసులు సంప్రదింపులు జరిపారు. ఒక గ్రామానికి చెందిన పడవలు, వలలు మరో గ్రామానికి చెందిన వారు తీసుకెళ్లడం, మరో గ్రామాలకు చెందిన పడవలు, వలలను ఇంకొక గ్రామానికి చెందిన మత్స్యకారులు తీసుకెళ్లడం మానుకోవాలని అధికారులు ఆయా గ్రామాల మత్స్యకారులకు సూచించారు. ఘర్షణ వాతావరణం లేకుండా సయోధ్యగా ఉండాలని కూడా ఆయా గ్రామాల మత్స్యకారులకు నచ్చజెప్పారు. అర అంగుళం సైజు కంటే తక్కువ కన్ను ఉన్న వలలను వాడటంతో సముద్రంలో ఉన్న గుడ్లతో సహా వలల్లో వస్తున్నాయని దీంతో మత్స్యసంపద నశించిపోతుందన్న ఉద్దేశంతో ఘర్షణ వాతావరణం నెలకొందనే ఉద్దేశమని అధికారులు నిర్ధారణకొచ్చారు. దీనిపై మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ ఆవుల చంద్రశేఖరరెడ్డి ఆయా గ్రామాల్లో వాడుతున్న వలలను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని ఈలోగా గొడవలు లేకుండమత్స్యకారులు కలిసిమెలిసి ఉండాలని ఆయన సూచించారు.

## లొంగిపోయిన ఆర్కే ప్రొటెక్షన్ పార్టీ మావోయిస్టు

కొరాపుట్ (ప్రజాపాలన) : ఒకవైపు పీఎల్‌జీఏ వారోత్సవాలు కొనసాగుతుండగా మావోయిస్టు ప్రభావిత మల్కన్‌గిరి జిల్లాకు చెందిన ఓ మహిళా మావోయిస్టు కొరాపుట్ ఎస్పీ ముకేశ్‌కుమార్ భాము ముందు స్వచ్ఛందంగా లొంగిపోవడం ప్రధాన్యత సంతరించుకుంది. కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆమెను మీడియా ముందు ప్రవేశపెట్టిన ఎస్పీ.. వివరాలను వెల్లడించారు. మల్కన్‌గిరి జిల్లా కలిమెల పోలీస్ స్టేషన్ పరిధిలోని కురుబ గ్రామానికి చెందిన శుక్ర మడ్కామి కుమార్తె.. రామె మడ్కామీ. 2013లో సాంస్కృతిక జన నాట్యమండలి బృందంలో చేరి అనంతరం, తన 16వ ఏట మావోయిస్టులకు దగ్గరైంది. మిలటరీ శిక్షణ, 303 రైఫిల్ వినియోగంపై పూర్తి శిక్షణ పొందింది.

# జిల్లాలో కోవిడ్ -19 వాక్సిన్ పంపిణీకి సన్నద్ధత కావాలి

### మొదటి దశలో హెల్త్ కేర్ వర్కర్లు, ఆశా వర్కర్లు అంగన్ వాడీలు, ఎ.ఎన్.ఎమ్‌లకు జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్



విశాఖపట్నం (ప్రజాపాలన) : విశాఖపట్నం జిల్లాలో కోవిడ్ -19 వాక్సినేషన్ ప్రక్రియకు సన్నద్ధత కావాలని, అందుకు అవసరమైన యాక్షన్ ప్లాన్ ను తయారు గావించాలని జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ అధికారులను అదేశించారు బుధవారం ఉదయం మొట్టమొదటి జిల్లా టాస్క్ ఫోర్స్ ఇమ్యునైజేషన్ కమిటి డీ టీ ఎఫ్ ఐ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలక్టరు ఛాంబరులో సంబంధిత అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ కోవిడ్ -19 వ్యాక్సిన్ ను మొదటి దశలో హెల్త్ కేర్ వర్కర్లు, అంగన్ వాడిలు, ఆశా వర్కర్లు ఎ.ఎన్.ఎమ్.లకు చేయడం జరుగుతుందన్నారు 50 ఏళ్ల వయస్సు దాటిన వారికి, కోమార్బిడిటీస్ వున్న 50 ఏళ్ల వయస్సులోపు వారికి ప్రాధాన్యత యిచ్చి వాక్సినేషన్ చేయబడుతుందన్నారు.జిల్లాలో ఫ్రంట్ లైన్ వర్కర్స్ డేటాబేస్ తయారు గావించాలని, వాక్సిన్ స్టోరేజి పాయింట్లను గుర్తించి సిద్దంగా వుంచాలని, జిల్లాలో వ్యాక్సినేషన్ ప్రక్రియకు రూట్ మ్యాప్ తయారు చేయాలని అధికారులను అదేశించారు. శానిటరీ వర్కర్లు, అంబులెన్స్ డ్రైవర్లు(104,108), ఆసుపత్రులలో పనిచేస్తున్న టెక్నిషియన్లు, పరిపాలన సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది, నర్సింగ్ స్టాఫ్, యం.బి.బి.ఎస్ డాక్టర్లు, స్పెషలిస్టు డాక్టర్లు తదితరులందరి డేటా సిద్ధంగావించాలని డి.యం.హెచ్.ఒ.కు ఆదేశించారుస్త్రీ శిశు సంక్షేమ శాఖలో సి.డి.పి.ఒ.లు, సూపర్ వైజర్లు , అంగన్ వాడి వర్కర్లు, హెల్పర్లు, పంచాయతీరాజ్ శాఖలో స్వీపర్లు, విలేజ్ వాలంటీర్లు, జి.వి.యం.సి. మరియు నర్సీపట్నం,యలమంచిలి మున్సిపాలిటీలలో స్వీపర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు, ఇనస్పెక్టర్లు నుండి ఉన్నత స్థాయి వరకు సిబ్బంది, వీరందరి వివరాలు, సంఖ్యతో పాటు డేటా బేస్ తయారు గావించాలాన్నారు. ఇందుకు కావలసిన డేటా ఎంట్రీ ఆపరేటర్లు, కంప్యూటర్లు తదితర మౌలిక సదుపాయలతో వివరాలతో నివేదికను తయారుగావించాలన్నారు.జిల్లాలో పెద్ద ఎత్తున స్టోరేజి పాయింట్లను (గోడౌన్ లు) గుర్తించాలన్నారు. ఇందుకుగాను రీజనల్ స్టోరేజి పాయింట్లు, జిల్లా స్టోరేజి పాయింట్లను వేరువేరుగా గుర్తింపు చేయాలని జాయింట్ కలెక్టరు ఎ.అరుణ్ బాబు(ఆసరా)ను ఆదేశించారు. తదుపరి వాక్సిన్ జిల్లా వ్యాప్తంగా రవాణా కు ప్రణాళకను తయారు గావించాలన్నారు.ఈ విషయముపై విస్తృత స్థాయి సమావేశము సోమవారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జె.సి. అరుణ్ బాబు, జె.సి.3 గోవిందరావు, డి.ఎం.హెచ్.ఒ.డా.పి.ఎస్.సూర్యనారాయాణ, ఎ.ఎం.సి. ప్రిన్సిపాల్ డా.సుధాకర్, పి.డి. డి.ఆర్.డి.ఎ. విశ్వేశ్వరరావు, డి.ఇ.ఒ.లింగేశ్వరరెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ పి.డి. సీతామహలక్ష్మీ, తదితర అధికారులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు పాల వెల్లువ తోడ్పాటు, ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి




విశాఖపట్నం (ప్రజాపాలన) : వ్యవసాయానికి పాడి తోడయినట్లైతే గ్రామీణ మహిళల జీవన స్థితితో పాటు రైతుల ఆర్థిక అభివృద్ధి సాధ్యం అవుతుందని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుండి ఆయన వై.ఎస్.ఆర్ 'చేయూతఆసరా ద్వారా మహిళలకు పశువుల యూనిట్ల పంపిణీ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. దాంతో పాటు "అమూల్' సంస్థ ద్వారా పాల సేకరణ కార్యకలాపాలను కూడా ఆ సంస్థ ఎం.డి సోధి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ చేయూత ఆసరా పథకాల క్రింద మహిళలకు ప్రభుత్వం అందించే మొత్తంతో పాడి పశువులను కొనుగోలు చేస్తారని తెలిపారు. పశువుల కొనుగోలు పెంపకం విషయంలో ప్రభుత్వ అధికారులు వారికి సలహాలు సూచనలు ఇస్తారన్నారు. పాల వెల్లువతో రాష్ట్రంలోని గ్రామాలలో విప్లవాత్మకమైన అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. పాల ఉత్పత్తిదారులకు ఎక్కువ ధర లభించడంతో పాటు సకాలంలో ఉత్పత్తిదారులకు పైకం వారి బ్యాంకు ఖాతాల ద్వారా అందుతుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఏడు వేల యూనిట్లను మహిళలకు అందజేశామని, ఫిబ్రవరి నాటికి లక్ష యూనిట్లను అందజేయడం జరుగుతుందని వెల్లడించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో విశాఖపట్నం నుండి జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్, వి.యం.ఆర్.డి. కమీషనర్ పి.కోటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్లు యం. వేణుగోపాల్ రెడ్డి, ఏ. అరుణ్ బాబు, ఆర్.గోవిందరావు, డిఆర్డిఎ పిడి విశ్వేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జెడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఒలివేటి స్కూల్లో పిల్లలకు అవగాహన సదస్సు కార్యక్రమం కల్పించిన:ఈస్ట్ ఏసిపి హర్షిత చంద్ర



విశాఖపట్నం (ప్రజాపాలన) : ప్రతి ఒక్కరూ రేపటి పౌరులు గా ముసులుకొని సమాజ ఉన్నతికి కృషి చేయాలని ఈస్ట్ ఏసిపి హర్షిత చంద్ర అన్నారు బుధవారం జిల్లా పరిషత్ ఒలివెట్ స్కూల్లో నేటి యువత రేపటి పౌరులు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని చెప్పారు మత్తు పదార్థాలకు యువత బానిస కాకూడదని పేర్కొన్నారు విద్యార్థులు ట్రాఫిక్ నియమాలు భద్రత నియమాలు పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు ప్రతి ఒక్కరు దిశ యాప్ మహిళలకు రక్షణగా నిలుస్తుందని ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించిన ప్రమాదం ముందుస్తు గా గుర్తించిన దిశా యాప్ ద్వారా స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని పేర్కొన్నారు సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అప్రమత్తతోనే సైబర్ నేరాలు అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు పిల్లలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా తల్లిదండ్రులతో చెప్పుకునే అవకాశాన్ని వారికి తల్లిదండ్రులకు కల్పించాలన్నారు అలా చేయడం వలన మంచి చెడు వ్యత్యాసాన్ని పిల్లలను గుర్తించి మంచి మార్గం వైపు నడిచే అవకాశం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మహారాణి పేట పోలీస్ స్టేషన్ సిఐ సోమశేఖర్ భూలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# అరకు వేలి ప్రజలు ఆధార్ సెంటర్లో గిరిజనులు పడిగాపులు



విశాఖపట్నం (ప్రజాపాలన) : విశాఖ ఏజెన్సీ అరకులోయ మండల కేంద్రంలో గల ఆధార్ సెంటర్లో గిరిజనులకు పడిగాపులు తప్పడం లేదు. ఆధార్, మార్పులు చేర్పులు కోసం తీవ్ర చలిలో బాలింతలు,గర్భిణులు చిన్న పిల్లలతో సైతం గంటలు తరబడి నరకాయతన పడుతున్నారు.

డుంబ్రిగుడ, అనంతగిరి మండలాలతోపాటు అరకులోయ మారుమూల దూర ప్రాంతాల నుండి చంటి పిల్లలను మోసుకొచ్చి తెల్లవారుజాము నుండి పడిగాపులు కాస్తున్నా ఆధార్ కష్టాలు తీరడం లేదని అంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గిరిజనుల ఆధార్ కష్టాల సమస్య పరిష్కారం చేయాలని డుంబ్రిగుడ,అనంతగిరి, అరకులోయ మండలాల గిరిజనులు కోరారు.

# అమరావతిలో రాష్ట్ర మంత్రులను కలిసిన కె.కె రాజు



గుంటూరు (ప్రజాపాలన) : బుధవారం అమరావతి సచివాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పలువురు మంత్రులను కలిసి నియోజకవర్గ సమస్యలు మరియు అభివృద్ధి కార్యక్రమాలుపై చర్చించి వినతి పత్రాలు అందజేశారువిశాఖ ఇన్చార్జి మంత్రి వర్యులు కురసాల కన్నబాబు కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గంలో కొత్త రైతు బజార్లు మంజూరు కొరకు, నియోజకవర్గం సమస్యల పరిష్కారం కొరకు వినతి పత్రం అందజేశారు.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు ఆళ్ల నాని కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరు కొరకు వినతిపత్రం అందజేశారు.రవాణా,సమాచార శాఖ మంత్రి వర్యులు పేర్ని నాని కలిసి కరోనా విపత్తు సమయంలో ఆర్ టి సి కాంప్లెక్స్ లో ఉన్న షాపుల అద్దె తగ్గించేందుకు చొరవ తీసుకున్నందుకు మంత్రి గారికి ధన్యవాదములు తెలియజేశారు.

# టర్కీ దేశానికి చెందిన కరెన్సీ పట్టివేత



విశాఖపట్నం (ప్రజాపాలన) : ఒకటో తేదీన సమయం సుమారు రాత్రి 08:30 గంటలకు ఎంవిపి పోలీసు వారికి సమాచారం వచ్చిందని తెలిపారు, క్రిష్ణ కాలేజ్ గేటు ఎదురుగా ఉన్నటువంటి రోడ్డులో సి ఐ రమణయ్య మరియు సిబ్బంది వెళ్లేసరికి అక్కడ కొంత మంది పోలీసులను చూసి పారిపోవుట కు ప్రయత్నించగా అంతట, సిఐ.రమణయ్య తన సిబ్బంది తో వారిని పట్టుకున్నారు. 1) బుల రామస్వామి 2) నాంభారీ నారాయణరావు 3)దమ్మేటి సత్య వెంకట ప్రసాద్ 4)దలాలి యశోద 5)ఇందిలా పృధ్వీరాజ్ 6) మువ్వల ప్రసాద్ పేరు ని విచారించగా వాళ్ల వాళ్లు టర్కీ కి సంబంధించిన చెల్లని కరెన్సీ నోట్లను ఎక్కువ డబ్బులకు మార్చి ఇతరులను మోసం చేయాలి అన్న ఉద్దేశంతో ఈ కరెన్సీ నోట్లను ఎలా చేయాలి ఏమి చేయాలి అని మాట్లాడుకుంటుండగా పట్టుబడ్డారు అని తెలిపారు. అ సి ఐ పి. రమణయ్య ఆ కరెన్సీ నోట్లను తనిఖీ చేయగా టర్కీ దేశానికి సంబంధించిన గా తెలిసినవి. మధ్యవర్తుల సమక్షంలో 300 కరెన్సీ నోట్లను మరియు ఏడు సెల్ ఫోన్స్ ను వారి వద్దనుండి సీజ్ చేయడం జరిగిందని తెలిపారు వారిని విచారించగా ఈ మార్పిడి చేసి కమిషన్ వస్తుంది అన్న ఆశతో మరియు ఇతరులను మోసం చేసి డబ్బు సంపాదించవచ్చు అన్న దురుద్దేశంతో దుర్బుద్ధితో ఈ విధంగా చేసినట్లు తెలియజేసినారు. వీరందరూ ముఠాగా ఏర్పడి ఈ విధమైనటువంటి మోసాలు చేస్తున్నట్లు ఇన్వెస్టిగేషన్లో తెలియజేశారు. ప్రజలు ఇటువంటి మోసపూరిత మాటలకు చర్యలకు బలి కావద్దని ఈ సందర్భంగా డబ్బు సంపాదన ధ్యేయంగా తప్పుడు మార్గాలు అన్వేషించి వాటికి ఆకర్షితులు కావద్దని తెలియజేశారు ముద్దాయిలు పై మోసపూరితమైన ఉద్దేశంతో ఇటువంటి చర్య చేయటంవల్ల చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# టీడీపీ నూతన కార్యవర్గం ఎన్నిక



విశాఖపట్నం (ప్రజాపాలన) : పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు ఆదేశాల మేరకు 62వ వార్డ్ టీడీపీ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది, పశ్చిమ నియోజక వర్గ పరిశీలకులు పొలిమేర సీతారాం రమణ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం లో అధ్యక్షులుగా మజ్జి మాలి నాయుడు,ప్రధాన కార్యదర్శిగా నీలం రాజు ఏకగ్రవంగా ఎన్ని కోవడం జరిగింది, మాలి నాయుడు గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో అందరు అభ్యర్థి గెలుపు నకు కృషి చేస్తామని, అత్యధిక మెజార్టీ తీసుకొస్తామని చెప్పారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్ అభ్యర్థి జోజి బాబు గారు, నాయకులు సోమేశ్ గారు,ఆది, భూలోక నర్సింగ్ రావు, గంగాధర,త్రినాథ్,రమామణి,రాము, మురళి, శ్రీను,వాసు, సత్యనారాయణ వార్డు నాయకులు పాల్గొన్నారు.

# శుక్రవారం మినీ ట్రక్కుల కోసం ఇంటర్వ్యూలు



అరకు వేలి (ప్రజాపాలన) : రేషన్ బియ్యం పంపిణీ చేసేందుకు సోషల్ వెల్ఫేర్ సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ పథకం ద్వారా మినీ ట్రక్కుల కోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు రేపు అనగా తేదీ 4 వ,తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించనట్లు స్థానిక అరకులోయ ఎంపిడిఓ జి.రాంబాబు తెలిపారు.మండలానికి 13 ట్రక్కులు కేటాయించమన్నారు. రేపు ఉదయం 10 గంటల నుంచి ఇంటర్వ్యూలు ప్రారంభం అవుతాయని అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని స్థానిక ఎంపిడిఓ సూచించారు.

# కీర్తిశేషులు పులి భూలోక రెడ్డి నిర్వాసితులకు చేసిన సేవలు శ్లాఘనీయం


### అగనంపూడి అభివృద్ధి కమిటీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ




విశాఖపట్నం (ప్రజాపాలన) : పెదగంట్యాడ శ్రీ పెంట మాంబా ఆలయం దరి సామాజిక భవనం వద్ద అ ఉ ప్పు నిర్వాసితుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కీర్తిశేషులు పులి భూలోక రెడ్డి 13 వ వర్ధంతి సందర్భంగా ఏ డి సి చైర్మన్ బలిరెడ్డిసత్యనారాయణ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ భూపాల్ రెడ్డి అందరి వాడిగా రాజకీయాల కతీతంగా అన్ని వర్గాలను కలుపుకుని నిర్వాసితుల ఉపాధికి కాలనీల అభివృద్ధికి ఎంతో సమయస్ఫూర్తితో కృషిచేసి ఎంత మందికి ఉపాధి కల్పించారు ఆయన యొక్క ఆశయాలను భావితరాలకు పూర్తిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పులి వెంకట రమణ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లో గల పక్ష నాయకులు డి. అప్పారావు కణితి అప్పలరాజు బత్తిన సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# భారత మాజీ ప్రధాని ఐ.కె.గుజ్రాల్ జయంతి



విశాఖపట్నం (ప్రజాపాలన) : మృదుభాషి, రాజకీయ పరిశీలకులు, ఎటువంటి వారితోనైనా సామరస్యం సాధించి పనిచేసుకుపోగల జెంటిల్మన్, భారత మాజీ ప్రధాని ఐ.కె. గుజ్రాల్ 1919 డిసెంబర్ 4న లాహోర్ సమీపంలో ఝులక్ లో జన్మించారు. వీరి తండ్రి అవతార్ నరైన్ గుజ్రాల్, తల్లి పుష్ప గుజ్రాల్. పాకిస్తాన్ లోని ప్రాంతం జన్మస్థలంగా గల ఏకైక ప్రధాని గుజ్రాల్. ఎం.ఏ., బి.కాం., పి. హెచ్ డి., డి.లిట్ లు చదివిన గుజ్రాల్ కుటుంబ సభ్యులంతా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నవారే. మహాకవి ఫైజ్ అహ్మద్ ఫైజ్ శిష్యుడు గుజ్రాల్. పదకొండేళ్ల వయస్సులో స్వాతంత్రోద్యమంలో పాల్గొని అరెస్టయి దెబ్బలు తిన్నారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో జైలు పాలయ్యారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో పనిచేస్తూ 1967- 76 మధ్యకాలంలో పార్లమెంటరీ, సమాచార, ప్రణాళిక శాఖల మంత్రిగా పనిచేశారు. 1976-80 మధ్యకాలంలో కేబినెట్ ర్యాంక్ తో సోవియట్ రష్యా భారత రాయబారిగా పనిచేసారు. 1989-90, 1996-97 లలో విదేశాంగ మంత్రిగా భారత ప్రతిష్టను ఇనుమడింప చేశారు. వి పి సింగ్ ఆధ్వర్యంలోని జనతాదళ్ పార్టీలో ప్రముఖ పాత్ర పోషించారు. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో దేవెగౌడ తర్వాత 1997 ఏప్రిల్ 21 న భారత ప్రధాని పీఠం ఎక్కారు. 1998 మార్చి 19 వరకు ఆ పదవిని నిర్వహించారు. ప్రధానిగా గుజ్రాల్ హుందా ప్రవర్తన దేశ ప్రజల దృష్టిలో ఆయన గౌరవాన్ని ఇనుమడింప చేసింది. నవాజ్ షరీఫ్ తో ఆయన సత్సంబంధాలు నెలకొల్పటంతో భారత పాకిస్తాన్ ల మధ్య ఎన్నడూ లేని విధంగా శాంతి సాధన సాధ్యమవుతుందని అనిపించింది. ప్రతివారిలోనూ ఏదో ఓ అంశానికి స్పందించి, వారితో మైత్రి నెరపగల స్నేహశీలి గుజ్రాల్. ఈయన కవి, రచయిత కూడా. ఈయన జాతీయ, అంతర్జాతీయ వ్యవహారాలపై వ్యాఖ్యానాలు చేశారు. వీరు 2012 నవంబర్ 30న మరణించారు.


# "బురివి తుఫాను"ప్రభావంతో చిత్తడి వానలు

గుడ్లూరు (ప్రజాపాలన) : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మండలంలో అర్ధరాత్రి నుంచి ఆకాశం మేఘావృతమై చెదురుమదురు జల్లులు పడుతున్నాయి. నివర్ తుఫాను ఏర్పరచిన గాయం మానకముందే మళ్ళీ "బురివి తుఫాను "రూపంలో ప్రమాదం పొంచి ఉందని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు చెబుతున్నారు. అయితే బురివి అంత ప్రమాదకరమైన తుఫాను కాదని ప్రజలు భయపడాల్సిన పనిలేదని తెలిపారు.

# 4వ తేదీన"మినీ ట్రక్ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

గుడ్లూరు (ప్రజాపాలన) : మండలకేంద్రమైన గుడ్లూరు మండల కార్యాలయంలో శుక్రవారంనాడు ఉదయం 10గంటకు మిని ట్రక్ లబ్ధిదారులకు ప్రభుత్వ అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్నీ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, వాహనాలకోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న ధరఖాస్తుదారులు నూరుశాతం తప్పనిసరిగా హాజరుకావాలని ,ఈ కార్యక్రమానికి వివిధ కులాలకు చెందిన కార్పొరేషన్ అధికారులు, బ్యాంకుల మేనేజర్లు పాల్గొంటారని ఈ సందర్భంగా ఎంపీడిఓ వెంకటేశ్వర్లు తెలిపారు.

# గౌరీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం



విశాఖపట్నం (ప్రజాపాలన) : ఓం నమశివాయ ఓం నమశివాయ ఓం శ్రీ గౌరీ పరమేశ్వరి నమః ఓం శ్రీ గౌరీ పరమేశ్వరి నమః గురువారం శ్రీ గౌరీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం శ్రీ గాజువాక డిపో గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చేయడం జరిగింది ఈ యొక్క కళ్యాణోత్సవంలో పొలిమేర శ్రీనివాస్ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

# అప్పలరెడ్డి కుమార్తె వివాహ రిషెప్షన్



గాజువాక (ప్రజాపాలన) : బీ.జే.పి 74వ వార్డు అధ్యక్షులు పిట్టా.అప్పలరెడ్డి కుమార్తె వివాహ రిషెప్షన్‌లో జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర, గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్ రెడ్డి కృష్ణంరాజు సీనియర్ నాయకులు బాటా.శ్రీను గారు, సీనియర్ నాయకులు శశిదరన్ పిల్లై 66,72,70 కార్పొరేటర్ అభ్యర్థులు గొర్లె.సత్యనారాయణ సిరసపల్లి నూకరాజు దీనంకొండ.పావని తదితరులు పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# పారిపోవడం అనేది దివంగత వైఎస్సార్, జగన్మోహనరెడ్డిల రక్తంలోనే లేదు

- రాష్ట్రంలో ప్రతి నెలా రూ.1500కోట్ల పెన్షన్లు ఇస్తున్నాం
- నాడు కాంగ్రెస్ పార్టీ నుండి హైదరాబాద్ అద్దాల మేడ వరకు
- పారిపోవడానికి కేరాఫ్ అడ్రస్ చంద్రబాబుదే
- చంద్రబాబే ఫేక్ ప్రతిపక్ష నేత, ఆయనది ఫేక్ పార్టీ
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



అమరావతి, డిసెంబర్ 3 (ప్రజాపాలన) : పారిపోవడం అనేది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆయన కుమారుడు జగన్మోహనరెడ్డిల రక్తంలోనే లేదని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్నారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ఆయన మాట్లాడారు. చంద్రబాబు చేసే కార్యక్రమాలను పెద్దవిగా, ప్రభుత్వం చేసే వాటిని తక్కువ చేసి చూపించడం అలవాటుగా మారిపోయిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్ళలో మొదటి నాలుగు నెలలు రూ.200లు, తర్వాత 54నెలల పాటు రూ.వెయ్యి చొప్పున, చివరి రెండు నెలలు రూ.2వేలు చొప్పున పెన్షన్లను ఇచ్చారన్నారు. ఎన్నికలు ఇంకా నాలుగు నెలలు ఉండగా 2019 జనవరి 1వ తేదీన జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించి సుమారు 5లక్షల మందికి కొత్తగా పెన్షన్లను మంజూరు చేశారన్నారు. నాలుగున్నరేళ్ళ కాలంలో దాదాపు 5లక్షల పెన్షన్లను చంద్రబాబు తొలగించారన్నారు. చంద్రబాబు హయాంలో 60నెలల కాలంలో రూ.30వేల కోట్ల పెన్షన్లు పంపిణీ చేశారన్నారు. సీఎం జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే పెన్షన్లను రూ.2,250లకు పెంచారన్నారు. త్వరలో మరో రూ.250ల పెన్షన్ పెరగనుందన్నారు. కొత్తగా ఆరేడు లక్షల పెన్షన్లను మంజూరు చేశామని తెలిపారు. పెన్షన్ కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తర్వాతి నెల 1వ తేదీ నుండి పెన్షన్లను ఇస్తున్నామన్నారు. జగన్మోహనరెడ్డి ఐదేళ్ళ పాలనలో దాదాపు రూ.లక్ష కోట్ల మేర పెన్షన్లకు ఖర్చు చేయనున్నారన్నారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత 2004లో ఉమ్మడి రాష్ట్రంలో 74లక్షల మందికి పెన్షన్లు ఇచ్చారన్నారు. డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ లేనివారిని దృష్టిలో పెట్టుకుని డాక్టర్ సర్టిఫికెట్ ద్వారా పెన్షన్లను మంజూరు చేసిన మహానుభావుడు రాజశేఖరరెడ్డి అని అన్నారు. అంతకు ముందు చంద్రబాబు హయాంలో కేవలం 17లక్షల మందికి మాత్రమే పెన్షన్లు ఇచ్చారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం 17లక్షలకు మించి ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదన్నారు. అప్పట్లో పెన్షన్‌దారుడు చనిపోతేనే కొత్తగా పెన్షన్లు ఇచ్చేవారన్నారు. చంద్రబాబు, ఆయన పార్టీ ఎమ్మెల్యేలు మంచిని మంచిగా ఒప్పుకోవాలన్నారు. చేసిన తప్పులను సరిదిద్దుకుని ప్రభుత్వానికి నిర్మాణాత్మకమైన సూచనలివ్వాలన్నారు. అలా కాకుండా చేసేవాళ్ళపై బురద జల్లడం, రాళ్ళు విసరడం వంటివి చేయవద్దన్నారు. 65 నుండి 60 సంవత్సరాలకు, 750చదరపు అడుగుల లోపు ఉండాల్సిన ఇంటిని వెయ్యి గజాల లోపునకు, మూడెకరాల మాగాణిని ఐదెకరాలకు, ఐదెకరాల లోపు ఉండాల్సిన మెట్టను పదెకరాలకు, విద్యుత్ వాడకాన్ని వంద యూనిట్ల నుండి 200 యూనిట్‌లకు పెంచుతూ ఎక్కువ మంది లబ్ధిదారులకు పెన్షన్ ఇవ్వాలని సీఎం జగన్మోహనరెడ్డి నిబంధనలను సరళతరం చేస్తూ వచ్చారన్నారు. చంద్రబాబు హయాంలో నెలకు రూ.490కోట్లు ఇచ్చేవారని, సీఎం జగన్మోహనరెడ్డి పాలనలో నెలకు రూ.1500కోట్లు ఇస్తున్నామన్నారు. చట్టసభలను ఉపయోగించుకుని ప్రభుత్వంపై ఏదో విధంగా నిందలను వేస్తున్నారని, ఈసారి చంద్రబాబు సీట్లు ఇచ్చినా ఎవరూ గెలవరన్నారు. పారిపోవడానికి కేరాఫ్ అడ్రస్‌గా చంద్రబాబును చెప్పవచ్చన్నారు. 1983లో చంద్రబాబు ఓడిపోగానే కాంగ్రెస్ నుండి తెలుగుదేశంలోకి పారిపోయాడన్నారు. ఆ తర్వాత చంద్రగిరి నుండి కుప్పం పారిపోయాడని, ఓటుకు నోటు కేసులో హైదరాబాద్ నుండి కరకట్టకు పారిపోయి వచ్చాడని, కరోనా రాగానే అక్కడి నుండి హైదరాబాద్‌లోని అద్దాల మేడకు షిఫ్ట్ అయ్యాడన్నారు. ఆ మధ్య ఢిల్లీ అంటూ వచ్చిన చంద్రబాబు ఇప్పుడు అక్కడకు వెళ్ళడం లేదని, నరేంద్ర మోదీ పేరు కూడా ఎత్తడం లేదన్నారు. గతంలో నల్ల దుస్తులు ధరించి గల్లీల్లో నరేంద్ర మోదీకి అర్థంకాని తెలుగుభాషలో ఆయనను తిట్టాడన్నారు. చీకట్లో చిదంబరం కాళ్ళు పట్టుకున్నాడని, అలయన్స్ లేకుండా ఎన్నికల్లో పోటీ చేయడన్నారు. గెలిస్తే నా ప్రతిభ వల్లే గెల్చానని, నన్ను చూసే రాష్ట్ర ప్రజలు ఓటు వేశారని అలయన్స్ పెట్టుకున్న పార్టీలను ఈడ్చిపెట్టి తంతాడన్నారు. ఏలేరు స్కాం వంటి కేసుల్లో దాదాపు 18స్టేలు తెచ్చుకున్నాడన్నారు. అమరావతి భూ కుంభకోణం విషయంలో చంద్రబాబు తనకున్న వ్యవస్థలను ఉపయోగించుకుని ఏకంగా గ్యాగ్ ఆర్డర్‌ను తెప్పించుకున్నారన్నారు. చంద్రబాబు అందితే కాళ్ళు, లేకపోతే జుట్టు పట్టుకుంటాడని, వెన్నుపోటు కూడా పొడుస్తాడన్నారు. చంద్రబాబులా దిగజారుడు రాజకీయాలు చేసే వ్యక్తి, పారిపోయే వ్యక్తి ఎవరూ లేరన్నారు. ఇచ్చిన మాట కోసం, పేదప్రజల కష్టాలను తీర్చడం కోసం సీఎం జగన్మోహనరెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రిపై మాట్లాడే ముందు ఒళు ళ్ళ దగ్గర పెట్టుకోవాలని హెచ్చరించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించి 3,648కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసి 67మంది శాసనసభ్యులతో ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నికై, 151 సీట్లతో ముఖ్యమంత్రి అయిన జగన్మోహనరెడ్డి ఫేక్ ముఖ్యమంత్రి ఎలా అవుతారో చంద్రబాబు చెప్పాలన్నారు. పార్టీ వ్యవస్థాపకుడు, పిల్లనిచ్చిన మామను వెన్నుపోటు పొడిచి, దొడ్డిదారిన అధికారంలోకి వచ్చిన చంద్రబాబే ఫేక్ ముఖ్యమంత్రి, ఫేక్ ప్రతిపక్ష నాయకుడని, ఆయన పార్టీ ఫేక్ పార్టీ అని అన్నారు. అలాగే గాలి ముఖ్యమంత్రి, గాలి నాయకుడు కూడా చంద్రబాబేనని మంత్రి కొడాలి నాని మండిపడ్డారు.

## ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా మంత్రి కొడాలి నాని నివాసంలో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు



అమరావతి, డిసెంబర్ 3 (ప్రజాపాలన) : ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) నివాసంలో గురువారం బాంబ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. మచిలీపట్నం నుండి వచ్చిన యాంటీ బాంబ్ స్క్వాడ్ సిబ్బంది స్నిఫ్ఫర్ డాగ్ సాయంతో ఇంటి ఆవరణ, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మంత్రి కొడాలి నాని ప్రయాణించే వాహనాన్ని కూడా తనిఖీ చేశారు. ఇటీవల రాష్ట్ర రవాణా, సమాచారశాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని)పై జరిగిన హత్యాయత్నం నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. మంత్రి కొడాలి నాని నివాసంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. రాష్ట్ర నలుమూలల నుండి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రి కొడాలి నాని నివాసానికి వచ్చే వారిని మెటల్ డిటెక్టర్, స్కానర్లతో క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఆ తర్వాతే మంత్రి కొడాలి నానిని కలిసేందుకు అనుమతిస్తున్నారు. ఇదిలా ఉండగా మంత్రి కొడాలి నాని ఎప్పటిలాగే ప్రజలను కలిసి వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తూ వస్తున్నారు.

## స్వదేశీ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

విశాఖపట్నం (ప్రజాపాలన) : స్వదేశీ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని పురోగమించడానికి ఇదే సరైన తరుణమని తూర్పు నావికాదళం ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ అతుల్ కుమార్ జైన్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆత్మ నిర్భర్ భారత్ కింద ప్రధానంగా మేలు చేకూరేది త్రివిధ దళాలకేనని తెలిపారు. పబ్లిక్, ప్రైవేట్, ఎం.ఎస్.ఎం ఈ రక్షణ రంగ అవసరాలకు పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 5 ట్రిలియన్ ఎకానమీ సాధనలో సముద్ర రవాణా కీలకమని, అందుకు తగ్గట్టుగా రక్షణ పర్యవేక్షక వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎదురయ్యే సవాళ్లకు ధీటుగా ఎయిర్ క్రాఫ్ట్ కేరియర్లు, లాంగ్ రేంజ్ షిప్‌లు, న్యూక్లియర్ సబ్ మెరైన్లను సమకూర్చుకోవాలని తెలిపారు. మేరీటైమ్ డొమైన్ ఎవేర్‌నెస్‌పై ప్రధానంగా దృష్టి పెట్టామని చెప్పారు. నిర్మాణంలో వున్న విక్రాంత్ ఎయిర్ క్రాఫ్ట్ కెరియర్ కోవిడ్ కారణంగా ఆలస్యమవుతోందని వెల్లడించారు. 2021లో విక్రాంత్‌కు ట్రైల్ రన్ పూర్తయ్యే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. 2022 కల్లా తూర్పు నావికదళంలోకి చేరవచ్చని తెలిపారు. హనీట్రాప్‌లో ఎంతటి వారున్న ఉపేక్షించేదిలేదని ఆయన స్పష్టం చేశారు. పాకిస్తాన్ నుంచి ఫేక్ ఫేస్‌బుక్ ఎకౌంట్లతో హనీట్రాప్‌కు పాల్పడుతున్నారని చెప్పారు. ఆన్‌బోర్డ్ షిప్‌ల్లో మొబైల్ ఫోన్లు నిషేధించామని తెలిపారు. హనీట్రాప్‌కు గురైన వారిలో యువసైలర్లే వున్నారని, నేవీ అధికారులు ఉన్నారనేది నిరాధారమని ఆయన పేర్కొన్నారు.

# రాష్ట్రంలో 139 బీసీ కులాలకు ప్రాతినిధ్యం వహించేలా కార్పోరేషన్ల ఏర్పాటు

### మంత్రి కొడాలి నానిని సత్కరించిన విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు



అమరావతి, డిసెంబర్ 3 (ప్రజాపాలన) : రాష్ట్రంలో 139 బీసీ కులాలకు ప్రాతినిధ్యం వహించేలా 58 కార్పోరేషన్లను ఏర్పాటు చేసి వాటికి చైర్మన్లు, డైరెక్టర్లను నియమించినట్టు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) చెప్పారు. గురువారం స్థానిక రాజేంద్రనగర్లోని ఇంటి దగ్గర మంత్రి కొడాలి నానిని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భవిరి శంకరనాథ్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బంగారు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి నాగులకొండ ఆశ్లేషాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ జేసీ ప్రసాద్, కోశాధికారి ఖాజన వెంకట శేషయ్యాచారి, లీగల్ అడ్వైజర్ చేవూరి రమేష్ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసి చైర్మన్, డైరెక్టర్ల పదవులను కేటాయించడం పట్ల సీఎం జగన్మోహనరెడ్డికి కృతజ్ఞతలను తెలియజేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా కార్పోరేషన్ చైర్మన్ తోలేటి బ్రహ్మశ్రీ, తోలేటి శ్రీకాంత్, రాష్ట్ర డైరెక్టర్లను సన్మానిస్తున్నామన్నారు. ఈ నెల 6వ తేదీ ఉదయం 9గంటలకు విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగే సన్మానసభకు రావాలంటూ మంత్రి కొడాలి నానిని ఆహ్వానించారు. అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ బీసీలను దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి, సీఎం జగన్మోహనరెడ్డిలు ఎన్నడూ ఓట్ బ్యాంక్‌గా చూడలేదన్నారు. బీసీల అభ్యున్నతి జగన్మోహనరెడ్డి ద్వారానే సాధ్యమని మంత్రి కొడాలి నాని అభిప్రాయపడ్డారు.

# ప్రార్థనా మందిరాన్ని నిర్మించుకునేందుకు నష్టపరిహారం ఇప్పించండి

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నానికి వినతి



అమరావతి, డిసెంబర్ 3 (ప్రజాపాలన) : గుడివాడ రూరల్ మండలం కల్వపూడి అగ్రహారంలో ఉన్న ప్రార్థనా మందిరాన్ని తిరిగి నిర్మించుకునేందుకు నష్టపరిహారాన్ని ఇప్పించాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)ను కోరారు. గురువారం స్థానిక రాజేంద్రనగర్లోని ఇంటి దగ్గర మంత్రి కొడాలి నానిని గుడివాడ రూరల్ మండలం కల్వపూడి అగ్రహారంలోని ఫైర్ లైటనింగ్ మినిస్ట్రీస్ గెత్సేమనే గాస్పెల్ హాల్ అధ్యక్షుడు పాస్టర్ కిషోర్‌బాబు, కార్యదర్శి పాస్టర్ బీ విజయ్‌కుమార్ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడ-భీమవరం హైవే పక్కన రీసర్వే నెంబరు.61-1లో 20సెంట్ల పట్టా భూమిని కొనుగోలు చేశామన్నారు. మందిరానికి 250మంది సభ్యులు వస్తుంటారన్నారు. సంఘ సభ్యుల సహకారంతో ఎనిమిదేళ్ళ వ్యవధిలో రూ.42లక్షలతో గాస్పెల్ హాల్‌ను నిర్మించామన్నారు. ఈ ప్రార్థనా మందిరంలో గత 35ఏళ్ళుగా దేవుని ప్రార్థనా దినచర్య చేస్తున్నామన్నారు. భీమవరం హైవే విస్తరణలో ప్రార్థనా మందిరంలోని మూడొంతుల భాగం పోతోందని, దీనిపై మండల తహసీల్దార్ కార్యాలయంలో సర్వేయర్‌ను సంప్రదించి నష్టపరిహారం వచ్చేలా చూడాలని కోరామన్నారు. రోడ్డు విస్తరణలో పోరంబోకు స్థలంలో ఉన్న ప్రార్థనా మందిరాన్ని తొలగించడం జరుగుతుందని, దీనికి ఎటువంటి నష్టపరిహారం ఇవ్వడం కుదరదని చెప్పారన్నారు. మూడొంతుల భాగం తొలగించడం వల్ల తిరిగి ప్రార్థనా మందిరాన్ని నిర్మించాల్సి ఉంటుందన్నారు. నష్టపరిహారం కింద 50సెంట్ల భూమిని, రూ.42లక్షల పరిహారాన్ని ఇప్పించాలని వారు కోరారు. దీనిపై మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ ఈ విషయాన్ని ఆర్అండ్‌బీ, నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులతో మాట్లాడతానని చెప్పారు.


# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాలు ఉధృతం

### విజయవాడలో జరిగిన ధర్నాలో ఆర్.రవీంద్రనాథ్ హెచ్చరిక




విజయవాడ (ప్రజాపాలన) : గత కొన్ని నెలలుగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, శాంతియుత ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా ప్రభుత్వ పరిష్కరించకుంటే నిరవధిక సమ్మె తప్పదని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం మున్సిపల్ కార్మికుల జేఏసి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాపితంగా జరిగిన ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా విజయవాడలోని ధర్నా చౌక్ నందు జరిగిన ధర్నాలో రవీంద్రనాథ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనాలు అమలు చేయాలని, హెల్త్ అలవెన్సు క్రింది ఇచ్చిన 6 వేల రూపాయలు గత మూడు మాసాలుగా పెండింగ్‌లో ఉన్నాయని,మున్సిపల్ కార్మికులను ఆప్కోస్ పరిధి నుండి తొలగించాలని,సచివాలయాలకు కార్మికులను అప్పగించే విధానాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. ఈ సమస్యలను సమస్యలను పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె తప్పదని తద్వారా జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ధర్నాకు నగర జేఏసి నాయకులు జేమ్స్,జ్యోతీబస్‌లు అధ్యక్షత వహించగా ధర్నాలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి యు.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు సౌకర్యాలు కల్పించడం మాని పనిభారం పెంచుతున్నారని, చిన్న చిన్న పొరపాట్లకు కార్మికులను విధుల నుండి తొలగిస్తున్నారని,ఈ పద్దతులు మానుకోవాలని సూచించారు. ఇంజినీరింగ్ సిబ్బందికి,స్కూల్స్,పార్కులలో పనిచేయు సిబ్బందికి వేతనాలు పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర జేఏసి నాయకులు ఎ.రంగనాయకులు,డేవిడ్‌లు ప్రసంగించారు.

# ఉత్తర శ్రీలంకపై 'బురేవీ' ప్రభావం



విశాఖపట్నం (ప్రజాపాలన) : దక్షిణ తమిళనాడు, దక్షిణ కేరళ తీరాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్‌ను జారీ చేసింది. ఉత్తర శ్రీలంకపై గత ఆరు గంటలలో 11 కి.మీ వేగంతో పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి లాట్ సమీపంలోని మన్నార్ గల్ఫ్ వద్ద బురేవీ తుపాను కేంద్రీ కృతమై ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. మన్నార్‌కు పశ్చిమ-వాయువ్య దిశలో 30 కి.మీ, పంబన్‌కు తూర్పు-ఆగ్నేయంలో 40 కి.మీ, కన్యాకుమారికి తూర్పు-ఈశాన్యంగా 260 కి.మీ. దూరంలో ఉందని తెలిపింది. దక్షిణ తమిళనాడు తీరం పంబన్, కన్యాకుమారి మధ్య నేడు రాత్రి, రేపు తెల్లవారు జామున సైక్లోనిక్ తుపానుగా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. ఈ సమయంలో 70-80 కి.మీ వేగంతో బలంగా గాలులు వీచే అవకాశం ఉందని, దక్షిణ తమిళనాడు తీరప్రాంత జిల్లాలతో పాటు రామనాథపురం, కన్యాకుమారి జిల్లాలపై ఎక్కువగా ప్రభావం చూపే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది.

## పట్టుగూళ్ల పరిశ్రమ చరఖా రీలర్లను ఆర్థికంగా ఆదుకునేందుకు తగు చర్యలు చేపట్టాలి

విజయవాడ (ప్రజాపాలన) : అనంతపురం జిల్లా హిందూపురం ప్రభుత్వ పట్టుగూళ్ల మార్కెట్ రాష్ట్రంలోనే అతిపెద్ద మార్కెట్‌గా పేరుగాంచింది. పట్టణంలో ప్రభుత్వ పట్టుగూళ్ల మార్కెట్ మీద ఆధారపడి సుమారు 350 మంది రీలర్లు ఉన్నారు. రీలర్ల వద్ద పనిచేస్తున్న వర్కర్లు 8 వేల మందికి పైగా ప్రభుత్వ పట్టుగూళ్ల మార్కెట్‌పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. గత 2 సంవత్సరాలుగా ప్రభుత్వ పట్టుగూళ్ల మార్కెట్‌కు పట్టు గూళ్లు రావడం పూర్తిగా తగ్గిపోయింది. క్రమేణా చరఖా రీలర్లు నష్ట పోయారు. దీనికితోడు కరోనా విపత్తు తోడై పట్టు పరిశ్రమను అతలాకుతలం చేసింది. తమను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ చరఖా రీలర్లు ఆందోళనబాట పట్టారు. చరఖా రిజర్వేషన్లకు డిపార్ట్మెంట్ ఆఫ్ సెరికల్చర్ శాఖ వారు రీలింగ్ కాంప్లెక్స్ కొరకు సడ్లపల్లి వద్ద సర్వే నంబరు 448-14 నందు 5.12 ఎకరాలు మరియు సర్వే నంబరు 448-5 నందు 3 ఎకరాల ఖాళీ స్థలమును కేటాయించారు. ఈ ఖాళీ స్థలమునకు సంబంధించిన రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాల కొరకు అప్పటి జిల్లా కలెక్టర్ గారు రు.1.50 కోట్ల నిధులను కేటాయించినప్పటికీ రీలర్లకు స్థలాలు కేటాయించలేదు. 2019 అక్టోబర్, నవంబర్, 2020 ఏప్రిల్, మే, జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల ఇన్‌సెంటివ్‌లు సిఎఫ్ఎంఎఫ్ ద్వారా కాకుండా సెరికల్చర్ డిపార్ట్మెంట్ ద్వారా ఇవ్వాలి. గతంలో కేటగిరి 4 లో ఉన్న సర్వీసులను ఎపిఎస్ఈబి కేటగిరి 3 క్రింద మార్చింది. ఫలితంగా అధిక మొత్తంలో వస్తున్న కరెంటు బిల్లులు చెల్లించలేక రీలర్లు ఇబ్బందులు పడుతున్నారు. కావున మల్టీ ఎండ్ మరియు చరఖా రీలర్లను రాష్ట్ర ప్రభుత్వం వారు ఆర్థికంగా ఆదుకొని పట్టు పరిశ్రమను కాపాడాలి. కరోనా కారణంగా మరింత నష్టపోయిన రీలర్లను ఆర్థికంగా ఆదుకోవాలి. రీలర్లకు గతంలో మాదిరిగానే విద్యుత్ బిల్లులను కేటగిరి 4 క్రింద పరిగణించి, 15 హెచ్‌పి లోడు వరకు విద్యుత్ సౌకర్యం కల్పించాలి. రాష్ట్ర వ్యాప్తంగా రీలర్లకు రు.1.65 కోట్లు ఇన్‌సెంటివ్‌లు ఇవ్వాలి. ప్రభుత్వం కేటాయించిన 8 ఎకరాల 12 సెంట్ల స్థలాన్ని నిరుపేద చరఖా రీలర్లకు వెంటనే కేటాయించేందుకు చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ కోరారు.

# టిడిఎల్ పి కార్యాలయంలో కనకదాస జయంతి వేడుకలు

- చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించిన చంద్రబాబు
- టిడిపి హయాంలో కురబల కోసం ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు
- అన్ని రంగాల్లో కురబల అభ్యున్నతికి టిడిపి గణనీయమైన కృషి
- వైసిపి వచ్చాక వేధింపులు, తప్పుడు కేసులు పెరగడం బాధాకరం



అమరావతి (ప్రజాపాలన) : కనకదాస జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా కురుబ సోదరులు అందరికీ శుభాకాంక్షలు. ప్రముఖ సంఘ సంస్కర్త, తత్వవేత్త.. కనకదాస జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, కురుబ సోదరులకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. కన్నడ కవి, సంగీత విద్వాంసుడు, తత్వవేత్తగా తన రచనలతో, గీతాలతో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సమానత్వం కనకదాస ప్రబోధించారంటూ ఆయన బోధనలు, సందేశం మనందరికీ స్ఫూర్తిదాయకంగా పేర్కొన్నారు. ఆయన బాటలో నడవడం ద్వారా సమాజంలో శాంతిని పెంచాలని, సమానత్వం సాధించాలని, సోదరభావంతో జీవించాలని అదే ఆయనకు మనం అందించే ఘన నివాళిగా పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కురుబల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేశామని, వారి అభ్యున్నతికి టిడిపి కట్టుబడివుందని చెప్పారు. వైసిపి అధికారంలోకి వచ్చాక కురుబలపై దాడులు- దౌర్జన్యాలు, తప్పుడు కేసులు-అక్రమ నిర్బంధాలు పెరగడం బాధాకరంగా పేర్కొన్నారు. మహిళ అనికూడా చూడకుండా కురుబ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ సబితపై అక్రమ కేసులు బనాయించారని, టిఎన్ ఎస్ ఎఫ్ నాయకుడు బండి పరశురాంపై తప్పుడు కేసు పెట్టి 3రోజులు స్టేషన్ లో నిర్బంధించి జైలుకు పంపారని మండిపడ్డారు. "కురుబ ఓట్లతో గెలిచి కురుబలపై దాడి బాధాకరమని" పోస్ట్ పెట్టిన పరశురామ్ పై స్థానిక వైసిపి ఎమ్మెల్యే అక్రమ కేసులు బనాయించి వేధించడాన్ని గర్హించారు. ఇకనైనా కురుబల సంక్షేమం కోసం వైసిపి నాయకులు పనిచేయాలని, అక్రమ కేసులు ఎత్తేయాలని డిమాండ్ చేశారు. అన్నిరంగాల్లో కురుబల అభ్యున్నతే కనకదాస్ కు మనందరం అందించే నిజమైన నివాళిగా చంద్రబాబు పేర్కొన్నారు.

## ఏసీబీ కోర్టులో లొంగిపోయిన ప్రమోద్‌రెడ్డి




అమరావతి (ప్రజాపాలన) : ఈఎస్ఐ స్కాం నిందితుడు ప్రమోద్‌రెడ్డి గురువారం ఏసీబీ కోర్టులో లొంగిపోయారు. రూ.150 కోట్ల ఈఎస్ఐ స్కాంలో ఏ3 నిందితుడిగా ఉన్న ప్రమోద్‌రెడ్డి గత కొద్ది రోజులుగా ఏసీబీ అధికారులకు చిక్కకుండా తప్పించుకుతిరుగుతున్నారు. మాజీమంత్రి అచ్చెన్నాయుడు ఇచ్చిన సిఫారసు లేఖలతో అప్పటి డైరెక్టర్ రమేష్, ప్రదీప్‌రెడ్డితో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈసీజీ, కాల్ సెంటర్ సర్వీసెస్ నడపకుండానే రూ.7.96 కోట్లు బిల్లు తీసుకున్నట్లు ఏసీబీ విచారణలో తేలింది. విచారణ నుంచి తప్పించుకునేందుకు ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును కూడా ఆశ్రయించారు. అయితే ఏసీబీ అధికారులు గాలింపు ముమ్మరం చేయడంతో కోర్టులోలొంగిపోయారు.ప్రమోద్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్ విధించారు. దీంతో ఏసీబీ అధికారులు అతన్ని మచిలీపట్నం సబ్ జైలుకు తరలించారు. కాగా, మందుల కొనుగోలు గోల్‌మాల్‌లో ప్రమోద్‌రెడ్డి ప్రమేయం ఉన్నట్లు ఏసీబీ నిగ్గులేల్చిన విషయం తెలిసిందే.



## ఫేడ్ ఆఫ్ దశలో దూసుకుపోతున్న సీనియర్ బ్యూటీ..!



'శ్రీ' సినిమాతో హీరోయిన్‌గా టాలీవుడ్‌లో అడుగుపెట్టిన మిల్కీ బ్యూటీ తమన్నా.. తక్కువ కాలంలోనే స్టార్ స్టేటస్ అందుకుంది. ఒక వైపు సీనియర్ హీరోలతో నటిస్తూనే మరోవైపు కుర్ర హీరోల సరసన మెరుస్తోంది. నవతరం హీరోయిన్లకు పోటీనిస్తూ ఇప్పటికీ వరుస అవకాశాలతో దూసుకుపోతోంది. ఇప్పటికే గోపిచంద్ హీరోగా నటిస్తున్న 'సీటీమార్' సినిమా షూటింగ్ పూర్తి చేసింది. అలానే తమన్నా ప్రధాన పాత్రలో నటించిన 'నవంబర్ స్టోరీ' విడుదలకు సిద్ధమైంది. మిల్కీ బ్యూటీ డిజిటల్ డెబ్యూ అయిన 'నవంబర్ స్టోరీ' డిస్నీహాట్ స్టార్ ఓటీటీ ఫ్లాట్ ఫార్మ్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఇవి కాకుండా తమన్నా చేతిలో మరో నాలుగైదు ఆఫర్స్ ఉన్నాయని తెలుస్తోంది. టాలెంటెడ్ హీరో సత్యదేవ్ నటించనున్న 'గుర్తుందా శీతాకాలం' అనే రొమాంటిక్ మ్యూజికల్ ఎంటర్టైనర్ లో తమన్నా నటిస్తోంది. ఇది కన్నడలో సూపర్ హిట్ అయిన 'లవ్ మాక్ టైల్' సినిమాకి తెలుగు రీమేక్ గా తెరకెక్కుతోంది. దీని కోసం మిల్కీబ్యూటీ సుమారు 2 కోట్ల వరకు తీసుకుంటోందని టాక్. అలానే 'ఆహా' యాప్ కోసం '11త్ అవర్' అనే వెబ్ సిరీస్ చేస్తోంది. ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో వస్తున్న ఈ సిరీస్ కోసం ఈ ముద్దుగుమ్మకు కోటి 80 లక్షలు ఇస్తున్నారట. దీంతో పాటు యూత్ స్టార్ నితిన్ హీరోగా నటిస్తున్న 'అంధాదున్' తెలుగు రీమేక్‌లో కూడా నటించనుంది. హిందీలో టబు పోషించిన రోల్ లో తమన్నా కనిపించనుంది. తమన్నా ది హీరోయిన్ రోల్ కాకపోయినప్పటికీ సినిమాలో చాలా కీలకమైనది కావడంతో కోటిన్నర పైనే డిమాండ్ చేస్తోందట. అలానే 'ఎఫ్2' సీక్వెల్ 'ఎఫ్3' లో కూడా నటించనుంది. ఏదేమైనా ఫేడ్ ఆఫ్ దశలో కూడా మిల్కీ బ్యూటీ ఎక్కడా తగ్గకుండా దూసుకుపోతోంది.

## ఆ వ్యాంప్ తనని నాశనం చేసిందని వాపోయిన నటి



సంచలన దర్శకుడిగా తేజకు మంచి పేరున్న విషయం తెలిసిందే. అంతే స్థాయిలో వివాదాస్పద దర్శకుడిగా కూడా పేరుంది. తను రూపొందించే చిత్రాల్లో ఎవరు నటించినా వారిని కొట్టడం.. తనకు కావాల్సిన అవుట్ పుట్ రాబట్టుకునే క్రమంలో నటీనటులని కొట్టడం.. ఏకంగా హీరోలని సైతం కొట్టిన చరిత్ర తేజకు వుంది. ఇలాంటి తేజ ఓ స్టార్ హీరోయిన్ కెరీర్నే మార్చివేశాడట. చాలా రోజుల తరువాత సదరు స్టార్ హీరోయిన్ ఈ విషయాన్ని బయటపెట్టి షాకిచ్చింది. ఆ హీరోయిన్ మరెవరో కాదు అందాల రాశి. 90లో క్రేజీ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన రాశి అప్పట్లో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. తమిళంలో నక్షత్రగా ఆకట్టుకున్న రాశి తెలుగు- తమిళ- కన్నడ మలయాళ భాషల్లో క్రేజీ స్టార్లతో కలిసి నటించింది. కన్నడలో దివంగత నటుడు విష్ణువర్ధన్.. మలయాళంలో మెగాస్టార్ మమ్ముట్టితో కలిసి నటించి అదరగొట్టింది. రాశి కెరీర్ మాంచి స్పీడులో వుండగానే ఆమెని వ్యాంప్గా మార్చి ఆమె కెరీర్ ని తేజ నాశనం చేశాడని సంచలన వ్యాఖ్యలు చేసింది రాశి. తాజాగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాల్ని వెల్లడించి షాకిచ్చింది. మహేష్తో తేజ రూపొందించిన చిత్రం %--%నిజం%--% ఈ మూవీలో రాశి హీరో గోపీచంద్ పక్కన వ్యాంప్ తరహా పాత్రలో నటించిన విషయం తెలిసిందే. అయితే ముందు కథ మరోలా చెప్పి తనని ఒప్పించిన తేజ సెట్ లోకి వెళ్లేసరికి మార్చేశారని రాశి అసలు విషయం బయటపెట్టింది. ముందు మహేష్ బాబు హీరో.. గోపీచంద్ నువ్వు లవర్స్.. మధ్యలో విలన్ వస్తాడు.. అని కథ చెప్పి ఆ తరువాత తన పాత్ర స్వరూపాన్నే మార్చేశాడట. ఈ విషయం సెట్ లోకి వెళ్లాక తనకు తెలిసిందని విషయం తెలిసిన వెంటనే సినిమా నుంచి తప్పుకుంటానని మేనేజర్ కి చెబితే ఇండ్రీలో పరువుపోతుందని ఈసారికి ఇలా కానిచ్చేయండని చెప్పడంతో తాను సరే అనాల్సి వచ్చిందని రాశి చెప్పుకొచ్చింది.

## సమ్మర్‌కు ఫిక్స్ అయిన సూపర్ స్టార్



కరోనా కారణంగా ఎన్నో సినిమాలు వాయిదా పడ్డాయి. ఈ ఏడాదిలో విడుదల అవుతాయనుకున్న సినిమాలు అన్ని కూడా వచ్చే ఏడాదికి షిఫ్ట్ అయ్యాయి. తమిళనాట అత్యధిక ఫాలోయింగ్ ఉన్న హీరోల్లో అజిత్ ఒకరు అనడంలో సందేహం లేదు. ఆయన నటిస్తున్న 'వాలిమై' సినిమా కోసం ఆయన అభిమానులు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు. ప్రముఖ దర్శకుడు వినోద్ దర్శకత్వంలో ఈ సినిమాను బోనీ కపూర్ నిర్మిస్తున్నాడు. ఈ ఏడాదిలోనే విడుదల అవ్వాల్సి ఉన్నా కూడా కరోనా కారణంగా వాయిదా పడింది. ఇటీవలే షూటింగ్ ను రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రారంభించారు. జనవరి చివరి వరకు షూటింగ్ ను పూర్తి చేయబోతున్నట్లుగా యూనిట్ సభ్యులు పేర్కొన్నారు. సినీ వర్గాల నుండి అందుతున్న సమాచారం ప్రకారం అజిత్ 'వాలిమై' సినిమాను వచ్చే ఏడాది సమ్మర్ కానుకగా విడుదల చేయబోతున్నట్లుగా తెలుస్తోంది. తమిళంతో పాటు తెలుగులో కూడా ఒకే సమయంలో డబ్బింగ్ చేసి విడుదల చేసే విషయమై ఆలోచిస్తున్నారు. భారీ అంచనాలున్న ఈ సినిమా వంద కోట్లు వసూళ్లు చేస్తుందని అభిమానులు షూటింగ్ ప్రారంభం అయిన సమయంలో ఆశించారు. అయితే కరోనా పరిస్థితులతో 50 శాతం ఆక్యుపెన్సీతో సినిమా ఎంత వసూళ్లు చేస్తుంది అనేది చూడాలి. ఇక ఈ సినిమాలో బాలీవుడ్ ముద్దుగుమ్మ హుమా కురేషి నటిస్తుండగా టాలీవుడ్ యంగ్ హీరో కార్తికేయ విలన్‌గా కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది.

## ఆన్ లొకేషన్ దర్శకుడిపై మహానటి ప్రతీకారం



నితిన్ – కీర్తి సురేష్ జంటగా నటిస్తున్న రొమాంటిక్ డ్రామా రంగ్ దే. వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రయూనిట్ ప్రస్తుతం దుబాయ్ లో షూటింగ్ లో బిజీగా ఉంది. ఆన్ లొకేషన్ నాయకానాయికల ఆఫ్ ద రికార్డ్ సరదా సన్నివేశం ఇటీవల చర్చకు వచ్చింది. కీర్తి చైర్‌లో రిలాక్స్ అవుతూ తన కళ్లపై ఒక క్లాత్ ని ఉంచింది. తన వెనకగా విచ్చేసిన నితిన్ – వెంకీ ఆ దృశ్యాన్ని ఫోటో తీసి సోషల్ మీడియాలో షేర్ చేశారు. అయితే దానికి రివెంజ్ తీర్చుకుంటానని అంటున్నారు మహానటి.. కీర్తి ఇన్ స్టాగ్రామ్లోకి వెళ్లి ఓ సరదా వీడియోను పంచుకున్నారు. ఆమె తన దర్శకుడు వెంకీ అట్లూరిపై పగ తీర్చుకుంటున్నా అనే క్యాప్షన్ ఇచ్చారు. రంగ్ దే సెట్‌లో చిత్రీకరించిన చిన్న వీడియో క్లిప్‌లో కీర్తి తన దర్శకుడు వెంకీ అట్లూరిని గొడుగుతో వెంబడిస్తున్న దృశ్యం కనిపిస్తోంది. నితిన్ ఇన్ స్టాగ్రామ్ హ్యాండిల్ ను ట్యాగ్ చేస్తూ.. కీర్తి ఇలా వ్యాఖ్యను జోడించింది. నా పగ త్వరలో తీర్చేసుకుంటాను అంటూ క్యాప్షన్ ఇచ్చింది. కీర్తి ప్రతీకారం ఎలా తీర్చుకోబోతోందో కాస్త ఆగితే కానీ తెలీదు. తదుపరి వీడియో వరకు వేచి చూడాల్సిందే. రంగ్ దే ని సంక్రాంతి బరిలో రిలీజ్ చేయాలన్న పంతంతో చిత్రబృందం హార్డ్ వర్క్ చేస్తున్న సంగతి తెలిసిందే.

## మోనాల్ గురించి ఏదో పెద్ద విషయాన్ని బిగ్ బాస్ దాచేశాడు



బిగ్ బాస్ సీజన్ 4 ముగింపు దశకు వచ్చింది. ఈ సీజన్ లో అందరికి ఆశ్చర్యం కలిగిస్తున్న విషయం ఏంటీ అంటే మోనాల్ ను ఎందుకు బిగ్ బాస్ ఇన్నాళ్లుగా కంటిన్యూ చేస్తూ వస్తున్నాడు. మోనాల్ కంటే ఎంతో మంది స్ట్రాంగ్ కంటెస్టెంట్స్ ఎలిమినేట్ అయ్యారు. మొన్నటికి మొన్న ఎలిమినేట్ అయిన లాస్య కూడా ఖచ్చితంగా మోనాల్ కంటే ఎక్కువ స్ట్రాంగ్ అంటూ ప్రేక్షకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆమెకు ఓట్లు రాకున్నా కూడా నిర్వాహకులు కంటెంట్ ఆమె ఉంటేనే వస్తుందనే ఉద్దేశ్యంతో కంటిన్యూ చేస్తూ వస్తున్నారు. మొదట్లో ఆమెను నూటికి నూరు శాతం కంటెంట్ కోసం కంటిన్యూ చేశారు అనేది అందరి మాట. అయితే గత రెండు మూడు వారాలుగా ఆమె కాస్త యాక్టివ్‌గా కనిపిస్తుంది. ఆమె చాలా స్ట్రాంగ్ గా మారినట్లుగా అనిపించినా కూడా ఇతరుల కంటే స్ట్రాంగ్ అని మాత్రం చెప్పలేం. అయినా కూడా ఆమె కంటిన్యూ అవుతూనే ఉంది. ఇతరులకు చెందిన ఏ చిన్న బ్యాడ్ ఇష్యూను అయినా పెద్దగా చూపించేందుకు బిగ్ బాస్ ప్రయత్నించాడు. కాని మోనాల్ విషయంలో మాత్రం బిగ్ బాస్ చాలా ఫేవరేటిజంను చూపించినట్లుగా మరోసారి క్లీయర్‌గా అర్థం అయ్యింది. మోనాల్ విషయం నిన్నటి ఎపిసోడ్ లో ప్రముఖంగా చర్చకు వచ్చింది. మోనాల్ తనను పాల టాస్క్ లో తన్నింది అంటూ అవినాష్ అన్నాడు. సోహెల్ మాత్రం ఆమె తన్నలేదు అంటుంది అన్నాడు. అప్పుడు అభిజిత్ కల్పించుకుని ఆమె అబద్దాలు చెబుతుంది. ఎన్నో సార్లు అబద్దం చెప్పింది. మెహబూబ్ నాకు పోయే ముందు ఎందుకు క్లోజ్ అయ్యాడు అనుకుంటున్నావు. ఆమెతో మోహబూబ్ కు జరిగిన విషయం ఏంటో తెలుసా అన్నట్లుగా సోహెల్ తో ఏదో చెప్పబోయి అభిజిత్ గిపోయాడు. దాంతో మెహబూబ్ మరియు మోనాల్ కు మధ్య ఏదో సీరియస్ గొడవే జరిగిందనిపిస్తుంది. ఇద్దరి మధ్య జరిగిన ఇష్యూ ఏంటీ అనేది బిగ్ బాస్ ఎందుకు చూపించలేదు. మోనాల్ ఆ గొడవ చూపిస్తే బ్యాడ్ అవుతుందనే ఉద్దేశ్యంతోనే చూపించలేదా అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరీ ఇంతగా బిగ్ బాస్ ఆమెపై ఫెవరెటిజంను చూపిస్తున్నాడు అనేది అర్థం అవ్వడం లేదు అంటున్నారు.


అంబేడ్కర్ రాజనీతి ఉద్యమం
Ambedkar Rajaneethi Movement (ARM)
www.ambedkarrajaneethi.com

బహుజనుల కోసం డిమాండ్లు
1. మద్యపానాన్ని నిషేధించాలి
2. మహిళలకు అన్నింటా 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి.
3. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలి.
4. న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు కల్పించాలి.
5. వెనుకబడిన తరగతులకు చట్ట సభల్లో 50 - రిజర్వేషన్ కల్పించాలి.
6. ఎస్సీ లకు మత స్వేచ్ఛ కల్పించాలి.
7. బుద్ధుడు ప్రవచించిన సమతా భావాన్ని సమర్థించేలా చర్యలు చేపట్టాలి.
8. జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు రిజర్వేషన్ కల్పించాలి.
9. రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి.
10. రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలి.
11. అందరికి ఉచిత విద్య కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశ పెట్టాలి.
12. ప్రైవేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి.
ఇప్పటికే ఉన్న ప్రైవేటు విద్యా సంస్థల్ని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలి.
13. ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యం అందించాలి.
14. ప్రైవేట్ ఆస్పత్రులను రద్దు చేయాలి.
15. పరిశ్రమల్ని జాతీయం చేయాలి. ప్రైవేట్ రంగంలో నడిచే పరిశ్రమల్లో రిజర్వేషన్ కల్పించాలి.
16. ఆధార్ కార్డు ఉన్న ప్రతి పౌరుడికి 2,00,000/- రూపాయలు ఋణం ఇవ్వాలి.
సక్రమ చెల్లింపుపై తరువాత సంవత్సరం రెట్టింపు ఋణం ఇవ్వాలి.
17. భూమిలేని రైతులకు ప్రభుత్వ/దేవాలయ లేదా ఇతరత్రా ఏదైనా 4 ఎకరాల భూమి ఇవ్వాలి.
18. ప్రతీ కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించాలి.
19. వలసలను అరికట్టేందుకు ఎక్కడికి అక్కడే గ్రామీణ ప్రాంతాల్లో సరికొత్త సాంకేతిక వ్యవసాయ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.
20. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చి సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి.
21. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను ముందుగానే ప్రకటించాలి.
ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే దయచేసి మా దృష్టికి తీసుకురండి.

ఆహ్వానం
అంబేడ్కర్ రాజనీతి ఉద్యమంలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం.
జై భీం, జై ఫూలే, జై బహుజన
సెంట్రల్ వర్కింగ్ కమిటీ
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com